మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 16లో..

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 15, ఫిబ్రవరి, 2023 16 పేజీలు

## ఇక బియ్యం బెంగలేదు




2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:

దేశంలోని ప్రజలు పలు రాష్ట్రాలకు ఉపాధి బతుకుదెరువు కోసం వలస వెళ్తుంటారు. కార్మికులు అలా వలస వెళ్లినవారు రేషన్ బియ్యం తమ సొంత రాష్ట్రం, ప్రాంతంలోనే తీసుకునే అవకాశం ఉంటుంది. కార్మికులు బియ్యం తీసుకోలేకపోయేవారు వారి కోటా బియ్యం సంబంధిత రేషన్ డీలర్ పక్కదారి పట్టించే అవకాశం లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వం వీటిని నివారించేందుకు "వన్ నేషన్ వన్ రేషన్" పథకాన్ని తీసుకొచ్చింది. గత మూడు ఏళ్ల క్రితమే ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. పలు సాంకేతిక కారణాలతో ఆగిపోయింది. జనవరిలో ప్రయోగాత్మకంగా ఫిబ్రవరిలో పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చింది.

## మత్తులో ములుగు మైనింగ్ శాఖ

- గుట్టల్లో మట్టి దందా..పట్టపగలే సరాఫరా
- సిండికేట్ దందాకు తెరలేపిన మట్టి మాఫియా
- మైనింగ్‌శాఖ మనీని తింటుందని ఇతర శాఖల ఆరోపణ



2 లో..

ములుగు టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మట్టి మాఫియా మట్టిని ఆసరా చేసుకుని అక్రమ వెంచర్లలోకి మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు మట్టి తోడేళ్లు.మదనపల్లి, బండారుపల్లి, ఇంచర్ల గ్రామాలకు సుదూరంగా ఉన్న అటవీ సమీపంలో తవ్వకాలు చేపట్టి వెంచర్లకు తరలిస్తూ మైనింగ్ శాఖకు ముడుపులు ముట్ట ముట్టడంతో కిమ్మనకుండా ఉంటుందనే ఆరోపణలు ములుగు జిల్లా కేంద్రంలో వినిపిస్తున్నాయి.



2 లో..

## కోట్ల నిధులతో ప్రగతి బాటలు

- 500ల ఏండ్ల కళ నెరవేరబోతున్న వైనం
- రూ.2.5కోట్లతో పోచాపురం వాగుపై బ్రిడ్జినిర్మాణం
- మరొక రూ.15 కోట్లతో 5 గ్రామాలకు బీటీ రోడ్లు
- కొడిశెల క్రాస్ నుండి బొల్లెపల్లి దాకా రోడ్డు పనులు
- గురుకుల విద్యార్థులకు కష్టాలు తీరినట్లే ..
- బంధాల గిరిజనులకు మెరుగైన రోడ్డు రవాణా

తాడ్వాయి, ప్రభాతవార్త :

మారుమూల గ్రామాలలోని పేద ప్రజలు నివసిస్తున్న మెరుగైన రవాణా కల్పించేందుకు గాను ప్రభుత్వం కోట్ల నిధులను మంజూరు చేస్తూ ప్రగతి బాటలు వేస్తుంది. ఈ క్రమంలో ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం

## రాష్ట్రంలో దిక్కుమాలిన పాలన

పంచాయతీలు నడపడానికి ఖాళీగా ఉన్న బ్రాందీసీసాలు అమ్ముకోవాలట..!!

కోలుకొండ గుట్టల వెనుక మంత్రి హస్తం లేదా..?

వైఎస్ఆర్ టీపీ చీఫ్ షర్మిల

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

నిధులు లేక సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, సీఎం కేసీఆర్ లెక్కనే మంత్రులు తయారయ్యారని రాష్ట్రషం మొత్తం దిక్కుమాలిన పాలన నడుస్తుందని వైఎస్ఆర్‌టీపీ చీఫ్ షర్మిల ఆరోపించారు. ప్రజాప్రస్థానం పాదయాత్రలో భాగంగా 236వ రోజు జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నెల్లుట్ల, కుందారం, కిష్టగూడెం, చీటూరు, దేవరుప్పుల మండలం కోలుకొండ మీదుగా సాగనుంది.



2 లో..

# ఇక బియ్యం బెంగలేదు

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర పరిధిలో ఏ ప్రాంతంలో ఉన్న వారైనా వారు ఉన్నచోటే బియ్యం తీసుకునే సదుపాయం ఇప్పటికే అమల్లో ఉంది.

**ఇతర రాష్ట్రాల వలస కూలీలకు మేలు...:**

రాష్ట్రాల నుంచి పలు పనుల నిమిత్తం జిల్లా నుంచి ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు వలస వెళ్తుంటారు. బీహార్, ఉత్తర ప్రదేశ్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఏపీ తదితర ప్రాంతాల నుంచి జిల్లాలోని వివిధ పట్టణాలకు వలస వస్తుంటారు. భవన నిర్మాణం, మగ్గం పని మరియు పరిశ్రమల్లో పనిచేసే వలస కార్మికులు జిల్లాలో వేల సంఖ్యలో ఉన్నారు. అయితే కార్మికులకు రేషన్ కార్డులు ఉన్నప్పటికీ బియ్యం తీసుకోలేక బయట ప్రైవేటు మార్కెట్‌లో అత్యధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ నేషన్ వన్ రేషన్‌తో వలస కార్మికుల కష్టాలు తీరనున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు బియ్యం తీసుకోవాలంటే జాతీయ ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలి. ఈ-పోస్ యంత్రంలో వలసవాదులు ఆధార్ సంఖ్య నమోదు చేయగానే ఎన్.ఎఫ్.సి కార్డు పూర్తి వివరాలు వస్తాయి. వారి వివరాల ఆధారంగా రేషన్ డీలర్ బియ్యం వారికి అందజేస్తారు.

# మత్తులో ములుగు మైనింగ్ శాఖ

(మొదటి పేజీ తరువాయి..)



గుట్టలను ఆసరా చేసుకుని ప్రకృతి సంపదను కొల్లగొడుతుంటే నియంత్రించాల్సిన మైనింగ్ శాఖ ఏ మత్తులో ఉందనే విమర్శలు బహాటంగా గుప్పిస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్నా మైనింగ్ శాఖ ములుగు జిల్లాకు కేటాయించబడలేదన్నట్లుగా వ్యవహరించడంతో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇతర సంబంధిత శాఖా అధికారులకు ప్రజలు పిర్యాదులు చేస్తే అది మా బాధ్యత కాదనట్లు తప్పించుకున్నట్లు సమాచారం. మైనింగ్ శాఖను గుప్పిట్లో పెట్టుకుని గుట్టల ప్రాంతాలను టార్గెట్ చేసుకుని మట్టి మాఫియా రాత్రి పగలు అనే సమయం లేకుండా మట్టి తవ్వకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారంటే మైనింగ్ అండ ఎంత ఉందోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మూడు జేసీబీలు, టిప్పర్లతో రవాణా చేస్తూ మట్టి తవ్వకాలు జరుపుతుంది మట్టి మాఫియా. అక్రమార్కులతో జత కలిసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ వెంచర్లలో మట్టిని పోయడానికి గంపగుత్తగా కాంట్రాక్టు ఇస్తున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. స్థానిక బలం ఆధారంగా వీరంతా పగలు, రాత్రి మట్టిని వెంచర్లకు తరలిస్తున్నారు. ప్రశ్నించిన వారిని తమ మాయమాటలతో బుట్టలో వేసుకుని ఈ వ్యవహారం బయటికి పొక్కకుండా మేనేజ్ చేస్తున్నారని వినికిడి. మట్టి దందా చేస్తున్న వారంతా సిండికేట్‌గా మారి ఒక ప్రాంతం నీది, మరో ప్రాంతం నాది అని నిర్ణయాలు తీసుకునే కాడికి మైనింగ్ శాఖ తెచ్చిందంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం ఏమి లేదు. మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాల్సిన మైనింగ్ శాఖ కంటి తుడుపు చర్యలు కూడా ఇప్పటీ వరకు తీసుకోలేదంటే వెనుక దాగి ఉన్న చీకటి ఒప్పందం ఏమిటని విమర్శిస్తున్నారు ములుగు ప్రజలు. పెద్ద ఎత్తున మైనింగ్ శాఖకు, కొంత మొత్తంలో సంబంధిత శాఖలకు మాఫియా నిర్వాహకులు డబ్బులు ముట్టచెపుతున్నారనే అభిప్రాయాలు సైతం లేకపోలేదు. సిండికేట్‌గా మారిన మట్టి మాఫియా గుట్టల్లోని మట్టిని అక్రమ వెంచర్లకు తరలించినా కూడా మైనింగ్ శాఖ మాత్రం సైలెంట్.

**దాడులు నిర్వహిస్తారా..? దర్జాగా ఉంటారా..?**

అక్రమ మట్టి దందా బాగోతం పెద్ద ఎత్తున సాగుతున్నా మైనింగ్ అధికారులు మాత్రం నిద్రావస్థలో ఉన్నట్లుగా స్థానికులు వాపోతున్నారు. పట్టపగలే టిప్పర్లు, ట్రాక్టర్లతో దర్జాగా తరలిస్తున్నా అధికారులు అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు దర్జాగా ఉంటారా..? లేక దాడులు నిర్వహిస్తారా..? అనేది వేచి చూడాలి. మట్టి దందాపై మైనింగ్ శాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుని ప్రకృతి సంపదను కాపాడాలని ములుగు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రాష్ట్రంలో దిక్కుమాలిన పాలన





(మొదటి పేజీ తరువాయి..)

ఈసందర్భంగా నెల్లుట్ల గ్రామంలో షర్మిలను ఇల్లులేని 800మంది నిరుపేదల కుటుంబాలు తమకు ప్రభుత్వ భూమిలో పట్టాలు ఇప్పించేలా చూడాలని కోరారు. స్పందించిన షర్మిల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అందరికి పట్టాలు ఇస్తామని తెలిపారు. దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామంలో మాట ముచ్చట సందర్భంగా షర్మిల మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే దయాకర్‌రావు ఈయన పంచాయతీ రాజ్‌శాఖమంత్రి, ఈ మంత్రి నియోజకవర్గంలో ఒక్కమేలైనా జరిగిందా అని ప్రశ్నించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎన్ని ఇచ్చారన్నారు. నియోజకవర్గంలో మంత్రి గుట్టలు మొత్తం రాసి ఇస్తున్నారట కదా అని ఆరోపిస్తూ కోలుకొండ గుట్టల వెనుక మంత్రి హస్తం లేదా అని ప్రశ్నించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి అయ్యి ఉండి నిధులు లేవని, పంచాయతీలు నడపడానికి ఖాళీగా ఉన్న బ్రాందీ బాటీళ్లు అమ్ముకోమని చెప్పాడట గదా అని అన్నారు. నిధులు లేక సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని సీఎం లెక్కనే మంత్రులు కూడా తయారయ్యారని రాష్ట్రం మొత్తంకూడా దిక్కుమాలిన పాలన నడుస్తుందని విమర్శించారు. రైతులకు ఐదువేలు ఇస్తే కోటీశ్వరులు అవుతారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో గుడులు, బడుల కన్నా బెల్టుషాపులు ఎక్కువగా ఉన్నాయని, ప్రతీ షాపును బెల్టుషాపు చేసిండని, మద్యం అమ్మకాలతో రాష్ట్రం నడిపే పరిస్థితి నెలకొందని, లేకుంటే భూములు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. బంగారు తెలంగాణ కేసీఆర్ కుటుంబానికి మాత్రమే అయినయందని, కేసీఆర్ కమిషన్ల కింగ్ అని, బిడ్డ లిక్కర్ స్కాం అని కొడుకు రియల్ ఎస్టేట్ దందా రాష్ట్రం మొత్తం దోచుక తిన్నాడని ఆరోపించారు. ఈసారి ఎన్నికలు వస్తున్నాయని గిరిజన బంధు, బీసీ బంధు అంటాడని మళ్లీ మోసపోవద్దన్నారు. కేసీఆర్ ఆగడాలకు ప్రతిపక్షాలు కారణమని, కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్రంలో కేసీఆర్‌కు అమ్ముడుపోయాయని, తెలంగాణలో మాట మీద నిలబడే నాయకుడు లేడని విమర్శించారు. అందుకే మాట మీద నిలబడేందుకు పార్టీ పెట్టామని, వైఎస్సార్ సంక్షేమ పాలన మళ్లీ



# కోట్ల నిధులతో ప్రగతి బాటలు





(మొదటి పేజీ తరువాయి..)

బందాల గ్రామపంచాయతీ దట్టమైన అడవుల్లో గుట్టల మధ్యన రోడ్డు సౌకర్యం లేకుండా వర్షాకాలం వచ్చిందంటే వాగులు పొంగి ప్రవహిస్తుంటాయి. ఈ గ్రామాలు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటాయి. 500ల సంవత్సరాల కాలంగా రోడ్డు సౌకర్యం లేక కాలిబాటనే ఇబ్బందులు పడుతూ కాలం వెళ్ళదీస్తున్నారు. తాడ్వాయి మండల కేంద్రానికి రావాలంటే గుట్టలు దాటి వాగులు దాటి కాలినడకన రావాల్సి వస్తుంది. పలు దఫాలుగా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళగా జిల్లా కలెక్టర్ చొరవ చూపారు. అంతేకాకుండా జడ్పీచైర్మన్ కుసుమ జగదీష్ ప్రత్యేక చొరవతో కోట్ల రూపాయలను మంజూరు చేశారు. రూ. 2.5కోట్లతో పోచాపురం వాగుపై వంతెన నిర్మించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా వంతెన నిర్మాణ పనులు వారం రోజుల క్రితమే ప్రారంభించారు. పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు డీఈ రఘువీర్, ఏఈ ప్రమోద్‌కుమార్, రెండు రోజుల క్రితం పోచాపురం సందర్శించి పనులను పర్యవేక్షణ చేశారు. మంగళవారం రోజున సంబంధిత శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, కింది స్థాయి అధికారులతో పోచాపురం వెళ్ళి వంతెన పనులను పరిశీలించారు. చక్కగా జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా వంతెన పనులు పటిష్టంగా చేస్తున్నారని అధికారులు వెంబటుండి పరిశీలిస్తున్నారని, పనులు చేపట్టిన కాంట్రాక్టర్ సైతం దగ్గరుండి పనులు చేపిస్తున్నట్లు తెలిపారు. దీంతో పోచాపురం గుట్టపై గల గురుకుల విద్యార్థులకు రవాణా కష్టాలు తప్పాయి. వర్షాకాలంగా వాగు వచ్చిందంటే రాకపోకలు నిలిచిపోతాయి. బందాల నర్సాపురం, బల్లెపల్లి, అల్లిగూడెం, ఈ గ్రామాల ప్రజలు, మామిడిగూడెం సైతం వాగుదాటితేనే బయటకు రావాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా మెరుగైన రోడ్డు లేకపోవడంతో కాలినడకన వచ్చేవారు. కానీ ప్రభుత్వం కొడిశాల క్రాస్ నుండి బల్లేపల్లి వరకు 5 కిలోమీటర్ల దూరం రూ.15కోట్లను మంజూరు చేస్తూ బీటీ రోడ్డు నిర్మించాలని ఆదేశించింది. ఈ విషయాన్ని బంధాల సర్పంచ్ ఉయికె మోహన్‌రావు తెలిపారు. పోచాపురం గుట్ట కిందిభాగం నుండి పైకి వెళ్ళాలంటే గుట్టరాళ్లు బాగా ఉంటాయి. ఆ ప్రదేశంలో దర్గా పండుగ జరుగుతుంది. భారీ ఎత్తున దర్గా పండుగ చేస్తారు. రాళ్ళ మీద నుండి నడవాలంటే గిరిజనులు ఇబ్బందులు పడాల్సిందే. ప్రస్తుతానికి నిధులు మంజూరు కావడంతో రోడ్డు కష్టాలు కూడా గిరిజనులకు నెల రోజుల్లో తీరబోతున్నాయి. అంతేకాకుండా గిరిజనుల కష్టాలను కూడా అటవీ శాఖ కూడా చేదోడు వాదోడుగా సహాయపడుతుందన్నారు.

# అమ్మ ఆశిస్సులతో పాడిపంటలు వృద్ధి చెందాలి

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నల్లబెల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

దుర్గమ్మ ఆశిస్సులతో ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు జరగకుండా పాడిపంట సమృద్ధిగా పెరగాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆసరవెల్లి గ్రామంలో మంగళవారం దుర్గా మాత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత చల్లని దీవెనెలతో పిల్లాపాలు పాడిపంటలు గ్రామాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అమ్మవారిని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్, నాయకులు గందె శ్రీనివాస్‌గుప్తా, ఆసరవెల్లి, మేడ పల్లి, రాంపూర్ గ్రామాల సర్పంచ్‌లు నూనావత్ రాజు, లావుడ్య తిరుపతి, చింతపట్ల సురేష్, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అజ్మీర బాను, వెంకన్న, స్థానికులు, స్వామినాథన్, పాల్గొన్నారు.



# మన ఊరు మనబడి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



దుగ్గొండి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మన ఊరు మన బడి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అడీషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాంకడే అన్నారు. మండలంలోని తొగర్రాయి, లక్ష్మీపురం, పోనకల్, దుగ్గొండి మండల కేంద్రంలో మంగళవారం మన ఊరు మనబడి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు లోపించ కుండా చేపట్టాలన్నారు. తరగతి గదుల నిర్మాణ పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూత్ర శాలలు, పాఠశాల ప్రహరీగోడ, పాఠశాలల విద్యుత్ సరఫరా అవుతుందా, ఫ్యాన్లు తిరుగుతున్నా యా? వంట గది పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. బ్యాంకు ఖాతాకు ఆధార్‌ను అనుసంధానం చేసే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు, ఒడేటి తిరుపతిరెడ్డి, బొమ్మగాని ఊర్మిళ వెంకటేశ్వర్లు, పాండవుల సురేందర్, ఎంపిటిసిలు బండి జగన్నాథం, మోర్తాల రాజు, మామునూరి సుమన్, ఉపసర్పంచ్‌లు యాదగిరి సుధాకర్, రాజాబాబు, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, నాగేశ్వరవారి, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో పల్లె గోస బిజెపి భరోసా కార్యక్రమం

నెక్కొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని అంగడి సెంటర్లో పల్లె గోస- బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ను ఉద్దేశించి మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సింగారపు సురేష్, బిజెపి ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షుడు కక్కెర్ల అనిల్, ఉపాధ్యక్షులు రాపాక సందీప్, మాచర్ల రాజు, సీనియర్ నాయకులు కాసుల రత్తయ్య, తాళ్ళూరి లక్ష్మయ్య, అంబాల గోపాల్, పులి ప్రసాద్, కాసు మల్లికార్జున్‌రెడ్డి, వడ్డె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ అరాచక పాలనకు చరమగీతం పాడాలి

స్టేషన్‌ఘనపూర్, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :

కేసీఆర్ అరాచక పాలనకు చరమగీతం పాడాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ కోరారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పాలనతోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్రను కొనసాగించారన్నారు. కేసీఆర్ కుటుంబ రాక్షసన పాలనను అంతం చేయాలనే సంకల్పంతో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాత్‌సే హాత్‌జోడో యాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. రాబోయే కొద్దికాలంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రానుందన్నారు. అందులో భాగంగా నియోజకవర్గంలో జరిగే రేవంత్‌రెడ్డి యాత్రలో ప్రతీ ఒక్కరు పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కుందూరు వెంకటరెడ్డి, దర్శనం, ఏలియా, డేవిడ్, పీటర్, కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ




రఘునాథపల్లి, ఫిబ్రవరి14ప్రభాతవార్త :

మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో నిట్ వరంగల్ అలుమిని చాప్టర్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదివే విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ బుక్స్‌ను పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుల చదివి జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బొల్లం అజయ్, ఎంపీడీవో హాషీం, పీఆర్ ఎఈ సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

## బండ ప్రకాష్‌ను కలిసిన నాగపురి కిరణ్

బచ్చన్నపేట, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :



బండ ప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా బీఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్ మంగళవారం కలిసారు. తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా నియమితులైన బండ ప్రకాష్‌ను బీఆర్ఎస్‌నాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియచేశారు.

# నేరాలు-దారుణాలు



## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయండి

నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



నర్సంపేట ఆర్‌డీవో కార్యాలయంలో గౌరవ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ వత్సవ అధ్యక్షతన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సన్నాహక సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19న నర్సంపేటలో లంబాడాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది ఇలాంటి మంచి పండుగ వాతావరణంను లంబాడా సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అందుకు ఉత్సవ కమిటీ సలహా సూచనలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ని ఆహానిస్తూ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ ఉదయజింగ్, ప్రధాన కార్యదర్శి అంగోత్ భద్రయ్య, వోడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ వాసు నాయక్, అధికారులు డీటీడీవో జహీరోద్దీన్, మున్సిపాల్ కమిషనర్, సిఐ రమేష్, తహసీల్దార్ రాంమూర్తి, లంబాడా నాయకులు జేత్రాం నాయక్, సుభాష్, కళ్యాణ్, గంగయ్య, హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మండల అధ్యక్షుడిగా గొలనుకొండ రవి ఎన్నిక

నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన నర్సంపేట మండల అధ్యక్షుడిగా గొలనుకొండ రవి ఎన్నికయ్యారు. మంగళవారం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మద్దికుంట్ల యాదగిరి తదితరుల ఎన్నికల అధికార్లుగా వ్యవహరించగా నర్సంపేట నగర పంచాయతీలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఎలక్షన్లు జరిగాయి. మొత్తం 109 ఓట్లు పోలుకాగా ప్రత్యర్థి మొగిలిచెర్ల సందీప్ పై గొలనుకొండ రవి ప్యానల్ విజయం సాధించింది. నర్సంపేట మండల అధ్యక్షుడిగా గొలనుకొండ రవి ఎన్నిక్కవ్వడం ఇది రెండో సారి. నాయిబ్రాహ్మణుల సంక్షేమం కోసం, పట్టణంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు, ప్రభుత్వం నుండి రావలిసిన రాయితీలు గూర్చి కృషి చేసి అభివృద్ధికి పాటుపడతానని గొలనుకొండ రవి అన్నారు. ఎంతో నమ్మకంతో మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఆయన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు పది పరీక్షపై అవగాహన



నెక్కొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండలంలోని మోడల్ స్కూల్ నెక్కొండలో ఏప్రిల్ నెలలో జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఒక్క రోజు సన్నద్ధత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీఈబీ సెక్రటరీ కృష్ణమూర్తి, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీధర్, హాజరై వీరితో పాటు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్, మండల విద్యాశాఖ అధికారిని రత్నమాల, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఉదయ శ్రీ, అలంకానిపేట మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి పాల్గొని విద్యార్థులకు సరైన సలహాలు, సూచనలు మెలుకువలు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల అలంకానిపేట కస్తూర్బా పాఠశాల నెక్కొండ, మోడల్ స్కూల్ విద్యార్థినీ పాల్గొన్నారు.

పరకాల వార్త

# విద్యార్థులపై కపట ప్రేమ చూపిస్తున్న పుట్ట మధు

-ఎన్నికలు దగ్గరపడుతుంటే విద్యార్థుల ఆకలి గుర్తొంచిందా..?

-విమర్శించడం కాదు..అభివృద్ధిలో పోటీ పడాలని హితవు..

-విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ధ్వజం



కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

విద్యార్థులపై కపట ప్రేమ చూపిస్తున్న పుట్ట మధు, గత నాలుగు సంవత్సరాలుగా గుర్తుకు రాని విద్యార్తుల ఆకలి, ఎన్నికలు దగ్గరపడుతుంటే గుర్తుకు వచ్చిందా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. హత్యారోపణలు ఎదుర్కోంటున్న పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ తుల్సే గారి శ్రీనివాస్ జైలులో ఉండగా ట్రస్ట్ కి నిధులు ఎవరూ విడుదల చేస్తున్నారని ప్రశ్నించారు. కేవలం నాలుగు సంవత్సరాలలో ఎన్నో ఆస్తులను కూడ బెట్టి సొంత ఇల్లు లేదని. కానీ ప్రసుత్తం మాత్రం ఇంద్ర భవనం లాంటి ఇల్లు కట్టి విలాసవంతమైన జీవితాన్ని ఎలా అనుభవిస్తున్నావన్నారు. శ్రీధర్‌బాబుకు అక్రమ ఆస్తులు లేవని, రౌడీ రాజకీయం చేయడం రాదన్నారు. కాటారం మండలంలో శ్రీధర్‌బాబు ఎన్నో విద్యాసంస్థలను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. అందుకే ఓటు వేస్తే అభివృద్ధి కోసం కృషి చేస్తారని కాటారం ప్రజలు ఓటు వేస్తున్నట్లు హితవు పలికారు. పుట్ట మధు ఓడిపోయిన 3సంవత్సరాలలో మానేరు బ్రిడ్జి కూడా దాటలేదని, ఎన్నికలు వస్తున్నాయని సేవ కార్యక్రమాలు మొదులు పెడుతున్నారని, ఇన్ని రోజులు గుర్తుకు రాని విద్యార్థుల ఆకలి నవేవలం ఈరెండు నెలల్లోనే భోజనం పెట్టాలని గుర్తుకు వచ్చిందా అని అన్నారు. అధికారంలో ఉండి శ్రీధర్‌బాబును విమర్శించడం తగదని అభివృద్ధిలో పోటీపడాలని హితవు పలికారు. జెడ్పీ చైర్మన్ సహాయ మంత్రి హోదా అని చెప్పుకుంటూ నియోజకవర్గ పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ బ్యాక్ వాటర్ వల్ల నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం తరపున ఎందుకు నష్టపరిహారం ఇప్పించలేదన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు పేదవడినని , అంబలి, అటుకులు తింటున్న అని చెప్పి గెలిచిన కొద్ది రోజుల్లోనే ఎక్కడలేనన్ని ఆస్తులు కూడబెట్టి హత్య రాజకీయాలు చేసిన పుట్ట మధుని మంథని ప్రజలు మరోసారి నమ్మి మోసపోరని ఆరోపించారు. దుద్దిళ్ల కుటుంబంతోనే మంథని నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డు మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు తెప్పెల దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చీమల వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కదారి విక్రమ్, కొత్తపల్లి సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్, ఎంపిటీసీ రూప-ఓంసింగ్, మాజీ సర్పంచ్ పాగే వీరమల్లు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మేడిపల్లి కిరణ్, గడవేని దేవేందర్, కొమురయ్య, వినయ్, పోటు సమ్మిరెడ్డి, బానక్క, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాధర్నాకు తరళిన బీఎంఎస్ నేతలు

పరకాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిఎంఎస్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇంద్రపార్క్ ధర్నా చౌక్‌లో మహాధర్నా కార్యక్రమానికి బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి అడగాని జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు, అసంఘటిత కార్మికులు తరళివెళ్ళారు. ఈ కార్యక్రమంలో దాసరి బిక్షపతి, కిరాణం పట్టణ అధ్యక్షులు చందుపట్ల సతీష్, మహేందర్, సాంబమూర్తి, డి. భద్రయ్య, హరీష్, శ్రీనివాస్, సాంబయ్య, మహేందర్, రాజు, బొచ్చు ఫని తదితరులు తరళివెళ్లారు.

## డీజేలకు నిర్ణీత సమయం

- సీఐ పుల్యాల కిషన్

పరకాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



అనుమతి లేకుండా డీజేలను వాడటం నిర్ణీత సమయం పాటించకపోతే చర్యలు తప్పవని పరకాల సిఐ పులియాల కిషన్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం పరకాల పోలీస్‌స్టేషన్‌లో పరకాల, నడికూడ మండలాల డిజె నిర్వాహకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం ఆరు గంటల లోపు రాత్రి 10 గంటల తర్వాత డీజే శబ్ధం వినిపించకూడదని సూచించారు. రాత్రి వేళల్లో ప్రజలకు నిద్ర బంధం కలిలించకూడదని ఆయన సూచించారు. నియమ నిబంధనలను అతిక్రమిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రాత్రి వేళల్లో 10 గంటల అనంతరం బాణసంచా కాల్చిన కానీ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా గ్రామాల డీజే నిర్వాహకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరిమర్శించిన మంత్రి

రాయపర్తి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండలంలోని పరికేడ్ గ్రామానికి చెందిన బండి యాకమ్మ, బండి సాయిలు, అంగిరేకుల గురునాథం, ఉగా వెంకటమ్మ, రంగు యాకమ్మ, ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను మంగళవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఆయన వెంట మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దేవేందర్ రెడ్డిని పరామర్శించిన పుట్ట మధు

మహాముత్తారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని రేగులగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చిదురాల దేవేందర్ రెడ్డికి ఇటీవల గుండె ఆపరేషన్ జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు దేవేందర్ రెడ్డి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈపరామర్శలో వారితో సింగిల్ విండో చైర్మన్ సోమ శాంత కుమార్, రేగులగూడెం యంపిటీసీ లక్కిరెడ్డి నర్సింహా రెడ్డి తదితరులు ఉన్నారు.

ఫోటోరైటప్ 06కెటియం06మాట్లాడుతున్న దృశ్యం

## రుద్రారంలో ఉచిత వైద్య శిభిరం

మల్హర్‌రావు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండలంలోని రుద్రారం గ్రామంలో ఉచిత వైద్య శిభిరాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధాన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సంగెం రమేష్, బోగే మల్లయ్య, సదానందం, చంద్రమోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

-ఎంపిపి జినుగు అనిమిరెడ్డి

రాయపర్తి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



మండలా భివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని ఎంపిపి జినుగు అనిమి రెడ్డి కోరారు. మంగళవారం మండలం కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపిపి జినుగు అనిమిరెడ్డి మాట్లాడుతూ మండల ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంఊట మండల అభివృద్ధి పాటుపడాలని కోరారు. జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపిడివో నాయక్, చెడుపాక కుమారస్వామి, నాలమాస సారయ్య, బికోజినాయక్, భూక్య వెంట్రాం నాయక్, పాల్గొన్నారు.

## శిక్షణకు క్రమం తప్పకుండా హాజరు కావాలె

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మహిళలు కుట్టు శిక్షణకు క్రమం తప్పకుండా హాజరుకావాలని మంచి శిక్షణతో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో, పెరికేడు గ్రామాలలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణా కేంద్రాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంఓల గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ స్త్రీ నిధి సహకారంతో రాష్ట్రంలో మొదటిసారిగా పాలకుర్తి నియోజకవర్గంలో ఐదు కోట్ల 10లక్షల రూపాయలతో మూడు వేల మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షనా కార్యక్రమాన్ని ఫైలెట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా శిక్షణ కొనసాగుతుండగా మంత్రి ఎర్రబెల్లి ఆయా శిక్షణా కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న మహిళలతో కొద్దిసేపు మాట్లాడారు. శిక్షణ జరుగుతున్న తీరుని పరిశీలించారు. మహిళల కోరిక మేరకు వారితో ఫోటోలు దిగారు. అలాగే శిక్షణకు గైర్హాజరైన మహిళలతో ఫోన్లో మంత్రి మాట్లాడారు. హాలో..? నేను శిక్షణ ఇస్తున్న సారును... మీరు ఇవ్వాల ఎందుకు రాలేదంటూ ప్రశ్నించారు. మీకు బదులు మరొకరిని పెట్టామని ఎమ్మెల్యే చెప్పారు. మీ మంత్రి ఆదేశించారు అంటూ ప్రశ్నించారు. వారి సమాధానాలు విన్నాక నేను తెలుసా అంటూ ప్రశ్నించారు. అందరిలోనూ నవ్వులు పూయించారు. శిక్షణకు క్రమం తప్పకుండా హాజరు కావాలని కోరారు. శిక్షణ అనంతరం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు భరోసా ఇచ్చారు. ఎక్కడా లేని విధంగా చేపట్టిన కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మహిళలను కోరారు. ఈ కార్యవక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, రైతుబంధు మండల అద్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, ఫ్యాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రరారెడ్డి, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# కేయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు పథకాలు

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :**
కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ విశ్వవిద్యాలయంలోని ఎన్ఎస్ఎస్ భవన్‌లో జాతీయ సమగ్రత శిబిరాన్ని ఈనెల నుంచి 9వరకు నిర్వహించారు. ఈశిబిరంలో జాతీయ స్థాయిలోని అన్నిరాష్ట్రాలు ముఖ్యంగా కేరళ, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాలు పాల్గొన్నారు. కాకతీయ యూనివర్శిటీ నుంచి పదిమంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ప్రోగ్రాం అధికారి ఎండి.ఆసిమ్ ఇక్బాల్ పాల్గొన్నారు. ఈ శిబిరంలో నిర్వహించిన కల్చరల్ ఈవెంట్‌లో కేయూ విద్యార్థిని విద్యార్థులు సోలో డాన్స్ విభాగంలో బహుమతులు గెల్చుకున్నారు. పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, ప్రోగ్రాం అధికారి ఎండి.ఆసిమ్ ఇక్బాల్‌ను కేయూ వీసీ ఆచార్య టి.రమేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ. నారాయణ, టీచింగ్ నాన్‌టీచింగ్ స్టాఫ్, ఎన్ఎస్ఎస్ వాలంటర్ విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.




# ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం

**పాలకుర్తి, ఫిబ్రవరి14ప్రభాతవార్త :**
సీఎంకేసీఆర్ అమలుకాని హామీలను ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని బీజేపీ శక్తికేంద్రం జిల్లా ఇన్‌చార్జి పి.పాపారావు అన్నారు. మంగళవారం మండలంలోని విస్నూర్‌గ్రామంలో నిర్వహించిన ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలుకాని హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. పేద ప్రజలకోసం సీఎం చేసిందేమీ లేదన్నారు. రకేంద్రంలోని మోదీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమంకోసం పనిచేస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికలలో భారతీయ జనతాపార్టీని ఆదరించాలని అన్నారు.



కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు లేగ రాంమ్మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, రాజశేఖర్, మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, మారం రవికుమార్, సాయి, అశోక్ పాల్గొన్నారు.

# ఒక్కరి కోసం అందరి కోసం ఒక్కరు

## సహకార స్ఫూర్తితో ముందుకు సాగాలి

**ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ:**
ఒకరి కోసం అందరు– అందరి కోసం ఒక్కరు అనే గొప్ప సహకార స్ఫూర్తితో కల్పలత సూపర్‌బజార్ ముందుకు సాగుతోందని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. మంగళవారం సహకార వ్యవస్థకు ఆదర్శంగా నిలుస్తూ సహకర స్ఫూర్తితో ముందుకు సాగుతున్న కల్పలత సూపర్‌బజార్ సందర్శనకు సతీసమేతంగా విచ్చేసిన వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు– మరియా దంపతులకు రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ స్వాగతం పలికి అనంతరం కల్పలత సూపర్ బజార్ సందర్శనకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన సహకార రంగం అభివృద్ధిలో భాగంగా కల్పలత సూపర్ బజార్, త్రిచక్ర సహకార పొదుపు సంఘం అభివృద్ధి కోసం వినయ భాస్కర్ చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని ప్రత్యేక అభినందించి సూపర్ బజార్ విధివిధానాలపై చర్చించారు. సూపర్‌బజార్ ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి కార్యక్రమాలు అవగాహన కార్యక్రమాల, భవిష్యత్తులో సూపర్ బజార్ అభివృద్ధికి చేపట్టబోయే కార్యక్రమాలను ఎమ్మెల్యే రమేష్‌బాబుకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్‌బాబు మీడియాతో మాట్లాడుతూ తమ నియోజకవర్గ పరిధిలో కల్పలత సూపర్ బజార్‌ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో హనుమకొండ సూపర్ బజార్ అభివృద్ధిని అధ్యాయనం చేసేందుకు రావడం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నప్పటికి కొన్ని చోట్ల అంతగా రాణించలేక పోతున్నాయన్నారు. కానీ పట్టువీడవని సంకల్పంతో పని చేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయనేది చెప్పేందుకు ఒక మంచి ఉదాహరణ మన చీఫ్



వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో గొప్పగా ముందుకు సాగుతున్న ఈ సూపర్ బజాల్ సాక్ష్యమని చెన్నమనేని అన్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ ఉమ్మడి పాలకులు నష్టాల పేరుతో సూపర్ బజార్ ఆస్తులను అమ్మాలని చూశారని... కానీ నేడు అప్పులను ఆస్తులుగా మార్చుకొని 50 మందికి ఉపాధిని కల్పిస్తూ గొప్పగా రూపంతరం చెందిన కల్పలత సూపర్ బజార్ నేడు పలు సహకార సంఘాలకు ఆదర్శనంగా నిలవడం శుభసూచికమని చీఫ్‌విప్ అన్నారు. వేములవాడలో ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆధ్వర్యంలో సూపర్‌బజార్ ఏర్పాటుకు సహాయ సహాకారాలు అందిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, కల్పలత సూపర్ బజార్ చైర్మన్ వర్ధమాన జనార్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ జగన్మోహన్‌రావు, వైస్ చైర్మన్ షఫీ, డైరెక్టర్లు దాసం ప్రభాకర్‌రెడ్డి, స్నేహలత, స్వర్ణలత, కూడా డైరెక్టర్ శివశంకర్, త్రిచక్ర ఆటో పొదుపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరె కుల సంక్షేమ సంఘాన్ని తప్పదారి పట్టిస్తున్న లింగంపెల్లి కిషన్‌రావు

## - ఆరె సంక్షేమ సంఘం ర్రాష అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ

**ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ:**
ఆరె కుల భవన నిర్మాణ భూమి పూజలకు ఆరె కులస్తులంతా తరలిరావాలని, భవన నిర్మాణ భూమి పూజ నాయిదా పడినదని కారణాలు తెలుపుతూ పత్రికా సమావేశాలు నిర్వహిస్తూ, ఆరె సంక్షేమ సంఘం సభ్యులను, ఆరె కులాన్ని సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్న లింగంపల్లి కిషన్‌రావు చర్యలకు ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజి పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదిన ఉప్పల్ భాగాయత్‌లో భూమి జరగవలిసిన ఆరె కుల ఆత్మగౌరవ భవన శంకుస్థాపన కార్యక్రమం వాయిదా వేసిన దానిని పురస్కరించుకొని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకత్వం మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరె కుల సంక్షేమ సంఘం నిబంధనలకు విరుద్ధంగా సంఘంనకు నష్టం జరిగే విధంగా ప్రవర్తిస్తున్నందుకు లింగంపెల్లి కిషన్‌రావుని సంఘం నుండి, మా సంఘానికి ఉండబడిన స్టీరింగ్ కమిటీ చైర్మన్ పదవి నుండి గతంలో తొలగించామన్నారు. తన పద్దతి మార్చుకోకుండా కుల సంఘంలో తన ఉనకిని నిలబెట్టుకొనే కుట్రలతో లొలగించిన స్టీరింగ్ కమిటీ చైర్మన్ పదవిని ఉపయోగిస్తూ ఇటీవల పత్రికలలో ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు ఇస్తున్నాడ న్నారు. ఈ నెల 20 తేదిన హైదరా బాద్‌లో జరుగబోయే ఆరె సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ ఎన్నిక, ఆరె కుల ఆత్మ గౌరవ భవన భూమి పూజ తేదిని ఖారు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోర్తాల చందర్‌రావు,



సలహాదారు మారుజోడు రాంబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలేరావ్ మనోహర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జెండా రాజేష్, నాయకులు పకిడె సాంబాబు, గుండెకారి రంగారావు, జిల్లా అధ్యక్షులు ఇంగ్లే శివాజీ, హింగె శివాజీ, వీరేషం, ప్రభాకర్‌రావు, ఎన్.రావు, సదానందం, తిరుపతి, కిషన్‌రావు, శివకుమార్, లింగమూర్తి, కండే రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# గుడిసెలను తీసి ఇండ్లు కట్టిస్తా..

## -వైఎస్ఆర్‌టీపీ చీఫ్ వైఎస్.షర్మిల



**లింగాలఘణపురం, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :**
వైఎస్ఆరన తెలంగాణ పార్టీ చీఫ్ షర్మిల జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామం నుంచి మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో భాగంగా కుందారం క్రాస్‌రోడ్డు వద్ద నిరుపేదలు వేసుకున్న గుడిసెలను సందర్శించారు. గుడిసెవాసుల సమస్యలు తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ భూమిని దేనికైనా కేటాయించిందా అని అడిగి తెలుసుకున్నారు. దేనికి కేటాయించలేదని తెలుపగా షర్మిల ఇల్లులేని ప్రతి నిరుపేద కుటుంబానికి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి బిడ్డగా మీకు హామీ ఇస్తున్నానని, పక్కా ఇళ్లు కట్టిస్తానని అన్నారు. రాబోయే ఎలక్షన్‌లో తనను సీఎంగా ఎన్నుకోవాలని కోరారు. అప్పటివరకు గుడిసెలను ఖాళీ చేయకండి అని షర్మిల తెలిపారు. అనంతరం పాదయాత్ర కుందారం మీదుగా పాలకుర్తి వైపు కొనసాగించారు.

# రైతుల సేవలో డీసీసీ బ్యాంక్‌లు



**కొడకండ్ల, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :**
ఉమ్మడి వరంగల్‌జిల్లా డీసీసీబీ పరిధిలో చెందిన రైతులకు సేవచేసేందుకు డీసీసీబీ బ్యాంకులు పనిచేస్తున్నాయని కొడకండ్ల మండలంలోని గ్రామాలకు చెందిన కర్షక మిత్ర రుణాల కింద నర్సింగపురం గ్రామానికిచెందిన గుర్రం రజితకు రూ.5లక్షలు, ఏడునూతుల గ్రామానికిచెందిన చెన్నబోయిన మంజులకు రూ.7లక్షలు, చెరువుముందు తండాగ్రామానికిచెందిన వాంకుడోతు కిషన్‌కు రూ.5లక్షలు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీచేసినట్లు డీసీసీబీ వైస్‌చైర్మన్ కేవీఆర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమంకోసం సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావులు కృషిచేస్తున్నారని, డీసీసీబ్యాంక్ ద్వారా రుణాలు అందచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుందురు అమరేందర్‌రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు ఎం.వెంకట్‌నారాయణ, నర్సింగపురం సర్పంచ్ డి.శ్రీలత సోమయ్య, మండల యూత్ అద్యక్షుడు దేశగాని సతీష్, రైతులు, బానయంక్ మేనేజర్ కళ్యాణి, సిబ్బంది వెంకటేష్, సాయి పాల్గొన్నారు.

# కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 58మంది డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :**
కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలలో 58మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్ డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

# రైతాన్నలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

**నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతాన్నలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు భీమా 16 చెక్కులు ఒక్కో చెక్కు విలువ 5 లక్షలు మొత్తం 80 లక్షలు, బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ రూపాయులు 10 లక్షలు, సీఎంఆంఎఫ్ 65 చెక్కుల యొక్క మొత్తం విలువ రూపాయలు 16 లక్షల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని అన్నారు. రైతు అకాల మరణం చెందితే ఎలాంటి ఆలస్యం లేకుండా రైతు భీమా ద్వారా ఆ కుటుంబానికి అండగా నిలిచే ప్రభుత్వం దేశంలో ఎక్కడైనా ఉందా..? అని అన్నారు. పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావిస్తుంది కనుకనే సభ్యత్వం ఉన్న వ్యక్తి మరణిస్తే 2 లక్షల రూపాయలను బాధిత కుటుంబానికి అందించి భరోసా నిస్తుంది, ఎల్ఓసీ అండ్ సీఎంఆర్ఎఫ్ ద్వారా కోట్ల రూపాయలను ప్రతీనెలా అందిస్తున్నామని అన్నారు. గ్రామీణాభివృద్ధిని మెరుగు పరిచేందుకు వాడ వాడనా సీసీ రోడ్లు, ప్రత్యేక నిధులతో సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. లక్ష మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణం, పాకాల రంగాయ చెరువు ప్రాజెక్టు ద్వారా పాకాలకు నీటి విడుదల, రెండో పంటకు పుష్కలంగా గోదావరి జలాలు అందనున్నాయని అన్నారు. సకాలంలో అందుతున్న పెట్టుబడి సాయం. రైతుల ఆత్మహత్యల నుండి అప్పులిచ్చే స్థాయికి ఎదగడం సంతోషదాయకం అన్నారు. కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన వాటా కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయకపోవడం దుర్మార్గం అన్నారు. 2600 విద్యుత్ మోటార్లను ప్రత్యేక జీవో ద్వారా మంజూరు చేయించి, నియోజకవర్గ రైతులకు అందించనున్నామని అన్నారు. ఎలాంటి రాజకీయ ఘర్షణ లేని వాతావరణంలో ప్రజల మద్దతుగా వ్యవసాయమే ప్రధాన పాలనగా ముందుకు సాగుతున్నామని, ప్రతి పక్ష్యాలు పాదయాత్రలో గుర్తించలేని విధంగా గ్రామాలు, తండాలు అభివృద్ధి చెందాయి. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లేందుకు నాకు మరింత శక్తిని ప్రసాదించాలని నియోజకవర్గ ప్రజలను కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలో పాటు వోడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, పీఏసీఎస్ చైర్మన్లు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వ్యవసాయ శాఖాధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# 24గంటల విద్యుత్ సరఫరా ఒక బూటకం

**నల్లబెల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవారతన**

ముఖ్యమంత్రి కేసిఆర్ ఇటీవల నాందేడులో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని మాట్లాడటం ఒక బూటకమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాత్రి మండలంలోని రామతీర్థం, నారక్కపేట గ్రామాలల్లో బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జిలు వల్లె రమేష్, బొట్ల పవన్‌ల ఆధ్వర్యంలో కార్నర్ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రేవూరి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు. యువత, దేశ భవిష్యత్ కోసం అనునిత్యం పాటుపడుతున్న మోడి నాయకత్వాన్ని భలపర్చాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలో మార్పు కోరుకునే నేపథ్యంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై బిజెపిని భలపర్చాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతున్నారని వారికి మద్దతుగా యువత, మహిళలు, రైతులు, సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి మండల ఇంచార్జి రేసు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి, నర్సంపేట ప్రధాన కార్యదర్శి రాజు, స్థానిక మండల ఉపాధ్యక్షులు మామిండ్ల ఐలయ్య, వేముల రాజు, బిజెవైఎం జిల్లా ఫోక్ పర్సన్ వక్కల శివకుమార్, సీనియర్ నాయకులు, పాపయ్య, బిజెవైఎం మండల అధ్యక్షుడు పరిపాటి సాయికుమార్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి



**దుగ్గొండి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యే విధంగా చేయాలని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్లు, ఓపీ రిజిస్టర్లను పరిశీలించారు. ఏయే గ్రామాల్లో కంటివెలుగు కార్యక్రమాలను నిర్వరిస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి అధికంగా డబ్బులు ఖర్చు పెట్టుకోకుండా దగ్గరలో ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది సీజనల్ వ్యాదులపై అవగాహన పరిచారన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. డాక్టర్ కిరణ్ రాజ్, స్టాఫ్ నర్సు సబిత, యూడీసీ రవీందర్ పాల్గొన్నారు.

# పుల్వామ అమరులలకు ఘన నివాళి



**నల్లబెల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

గత నాలుగు సంవత్సరాల క్రితం టెర్రరిస్టులు పేల్చిన ఘాతకంలో పుల్వామ ప్రాంతంలో మృతిచెందిన జవాన్లకు వివిధ సంఘాల నాయకులు ఘన నివాళి అర్పించారు. మండల కేంద్రంలోని మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణంలో పుల్వామ సంఘటనలో మృతిచెందిన జవాన్లకు అమరజవాన్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ సంఘాల నాయకులు జైజవాన్, జై కిసాన్ నినాదాతలో మృతి చెందిన నాయకులకు వారి ఆత్మ శాంతించాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్ తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొత్తగట్టు ప్రభాకర్, టిఆర్ఎస్ పార్టీ అనుబంధ బీసీ సంఘాల నాయకుడు సింగరబోయిన కట్టయ్య, పంచాయతీ సిబ్బంది పులి చక్రపాణి, రఘువరణన, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

### ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన ఫీల్డ్ అసిస్టెంట్లు



**నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

ఎమ్మెల్యేకు ఫీల్డ్ అసిస్టెంట్లు కృతజ్ఞతలు తెలిపారు. మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై శాసనసభలో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి జిల్లా కమిటీ టీఆర్ఎస్‌కెవీ రాష్ట్ర నాయకురాలు నల్ల భారతి, టీఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు నాయకత్వంతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యల పట్ల అవగాహన ఉండి అవకాశం దొరికినప్పుడల్లా నిరంతరం వారి గొంతుకగా ఉండి శాసనసభలో మాట్లాడడం కార్మిక వర్గానికి గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కేలోతు స్వామి చౌహాన్, మామునూరి రమేష్, వేల్పుల రాజు, సత్యం, మోహన్, తోటకూర సుమన్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వంపై మాదిగ హక్కుల డిమాండ్స్



**నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

ప్రభుత్వంపై మాదిగ హక్కుల డిమాండ్స్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి యాకయ్య డిమాండ్ చేశారు. స్థానిక నర్సంపేట పట్టణం యందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మంగళవారం తెలంగాణ మాదిగ హక్కుల దండోరా(టీఎంహెచ్‌డీ) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి యాకయ్య మాదిగ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతికి మాదిగ హక్కుల డిమాండ్స్ వివరణ మెమోరణం రూపంలో ఇవ్వడం జరిగింది. డిమాండ్స్.. అత్యధిక జనాభా గల మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, ప్రధానమంత్రిని కలిసి ఎస్సీ వర్గీకరణ చట్ట భద్రతను కల్పించాలి, ఎస్సీ ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, పారిశుధ్య కార్మికులకు పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలి, మాదిగలకు ప్రత్యేకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించాలి అని డిమాండ్ల మెమోరణం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మెట్టుపల్లి కొమురయ్య మాదిగ, కాగితా ప్రసాద్ మాదిగ, వరంగల్ జిల్లా అధ్యక్షులు బొట్ల రమేష్ మాదిగ, కార్యదర్శి కొట్టే శ్రవణ్ మాదిగ, పరకాల ఇన్చార్జి వేల్పుల ఆంజనేయులు, జన్ను రాజు, రడపాక శ్యామ్, మరుపట్ల అభిలాష్, గాదే క్రాంతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### 24వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమం



**నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

పట్టణంలోని 24వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం నర్సంపేట మున్సిపాలిటీ వార్డులో కంటి వెలుగు ప్రోగ్రాం నాలుగో రోజు కార్యక్రమానికి వికలాంగుడు చిలువేరు శంకర్‌కు వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవి స్వయంగా సర్వీస్ ఇచ్చి కంటి చూపుకు సంబంధించిన పరీక్షలు దగ్గరుండి చేయించారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 17 నుంచి సీపీఐ మహాపాదయాత్ర



**ములుగు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
సిపిఐ పార్టీ జిల్లా సమితి సమావేశం కామ్రేడ్ బండి నర్సయ్య అధ్యక్షతన మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లి కార్జున్ రావు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విభజన హామీలైన గిరిజన యూనివర్సిటీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమలను అమలు చేయలేదని అన్నారు. అలాగే ములుగు జిల్లాలోని కమలాపూర్ రేయాన్స్ ఫ్యాక్టరీ కంపెనీలను ప్రారంభించంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆయన ఆరోపించారు. విభజన హామీలను వెంటనే అమలు చేయాలనే ఉద్దేశ్యంతో మార్చి 17 వ తేదీ నుండి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర చేపట్టినట్లు ఆయన వివరించారు. మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ కి, అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆశావర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ దవాఖానాలో పనిచేస్తున్న వర్కర్క్‌కి, హమాలీ వర్కర్‌లకు, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన తెలపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, నాయకులు కుమ్మరి సాగర్, ఎమ్డీ. నాజర్, రవి, గోపి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ల భద్రయ్యను పరామర్శించిన తహసీల్దార్



**వెంకటాపూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రిసిడెంట్ డా. మొగుళ్ల భద్రయ్య ను తహసీల్దార్ మంజుల మంగళవారం పరామర్శించారు. భద్రయ్య తల్లి వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా దశదిన కర్మ రోజు గ్రామానికి వచ్చి మృతురాలి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆమె వెంట డిప్యూటి తహసీల్దార్ కిషోర్ తదితరులు ఉన్నారు.

# సంతుసేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

**నెక్కొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద ఆలయంలో నిర్మిస్తున్న బంజారాల ఆరాధ్య దైవం శ్రీసంతు సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. మంగళవారం ఎలక్ట్రిక్ కరెంట్ పోల్స్ అజ్మీర మంగ్య తండా గ్రామపంచాయతీ సర్పంచ్ సరోజా–వెంకట్‌నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ మాలోతు వెంకన్న నాయక్ సమక్షంలో పీటకాలు బోర్డుతండా గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ భూక్య వీరన్ననాయక్, కరెంట్ పోల్స్ దాత ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ మాలోతు శ్రీనివాస్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు ప్రవీణ్, రెడ్లవాడ సొసైటి డైరెక్టర్ బానోతు వీరన్ననాయక్, అజ్మీర మంగ్య, తండా కారోబార్ మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సంచార పశు వైద్యశాల అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**
పట్టణంలోని సంచార పశు వైద్యశాల 1962 అంబులెన్స్ ను ఆ సంస్థ ప్రాజెక్టు హెడ్ డాక్టర్ భగీష్‌మిశ్రా, వరంగల్ ఆపరేషన్ ఎస్క్యూగ్యూటీ వీ.రాము మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు సంచార పవు వైద్యశాల అంబులెన్స్‌లోని రిజిస్టర్లు అలాగే అందులోని పరికరాలు మెడిసిన్స్‌ను తనిఖీ చేసి సిబ్బందిని పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ వారికి పలు సల హాలు, సూచనలు అందించి సేవల ను మరింత విస్తృతంగా అందిం చాలని సిబ్బందిని అప్రమత్తం చేశారు. 1962 వైద్యాధికారి రమేష్, పారవేట్ శిరీష, హెల్పర్ బీ.శ్యామ్‌రాజేష్, 108 సిబ్బంది రమేష్‌రాజు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనమందించాలి

**సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి**

**ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**
స్థానిక జెడ్పిఎస్ఎస్ పాఠశాలను సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అందిస్తున్న మధ్యా హ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరిశుభ్రంగా వండి విద్యార్థులు వడ్డించాలని వర్కర్లకు సూచించారు. అనంతరం మన ఊరు – మన బడి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని ఏఇ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ రాములు, వార్డు మెంబర్ ప్రధీప్, ఎస్‌కే. బాబా తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ కవితను ను కలిసిన గ్రంధాలయ చైర్మన్

### గ్రంధాలయ నూతన భవానికి నిధులు మంజూరు చేయాలి

### ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్



**ములుగు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంధాలయం ప్రాంగణంలో నూతన భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ కోరారు. హైదరాబాద్‌లో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవితలను ఆయన మంగళవారం కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగులో లైబ్రరికి వచ్చే పాఠకుల సంఖ్య ఎక్కువ గా ఉన్నందున గ్రంధాలయాన్ని విస్తరింపజేయాలని ఆయన తెలిపారు. గ్రంధాలయం భవన నిర్మాణం కోసం సిడిఎఫ్ నిధుల నుండి కేటాయించాలని ఆయన కోరారు. స్పందించిన మంత్రి సత్యవతి రాథోడ్ తక్షణమే సిడిఎఫ్ నుండి రూ. 15 లక్షలు మంజూరు చేశారు. అలాగే ఎంపీ కవిత కూడా సిడిఎఫ్ నిధుల నుండి రూ. 15 లక్షలు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి సత్యవతి రాథోడ్‌కు, ఎంపీ మాలోతు కవితకు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌లకు కృతజ్ఞతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ నాయకులు బాషబోయిన పోశాలు ఉన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేయాలి



**ములుగు టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**
జిల్లా కేంద్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల అత్యవసర సమావేశం టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్ అధ్యక్షతన నిర్వహించగా టీటీయూ జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూధన్, టీఈఏ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, పంచాయితీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు మడుగూరి నాగేశ్వరరావు, ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, నాలుగవ తరగతి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కిర్మాణిలు హాజరుకాగా సంఘాలు ఏకమై ఐక్య కార్యాచరణ సమితిగా 15న ఏర్పడనున్నట్లు సంఘాల నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని ప్రతి ఒక్క ఉద్యోగ ఉపాధ్యాయ నాయకులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయం

## రేపటి నుండి మూడు రోజులు ఉత్సవాలు
## 18న శివపార్వతుల కళ్యాణం





గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

గూడూరులోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయం మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబైంది. ఈనెల 16 నుండి మూడు రోజుల పాటు ఆలయంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే పెద్ద సంఖ్యలో ఉత్సవాలకు భక్తులను తరలించేందుకు ప్రయత్నాలు చేపడుతున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 18న శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. శివపార్వతులు విగ్రహాల రూపంలో ఉన్న అరుదైన శివాలయాల్లో గూడూరు శివాలయం కూడా ఒకటి. కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ ఆలయం జీర్ణదశకు చేరుతున్న క్రమంలో స్థానికులే చొరవ చూపి అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకున్నారు. మహాశివరాత్రితో పాటు కార్తీకమాసోత్సవం, కార్తీక పౌర్ణమి వేడుకలు, దేవీ నవరాత్రి ఉత్సవాలు ఈ ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా మారిపోయింది. ఈ శివాలయ ప్రాశస్త్యాన్ని తెలుసుకున్న ఎందరో ప్రముఖులు కూడా ఆలయాన్ని సందర్శించి విగ్రహాలరూపంలో ఏకశిలపై కొలువుదీరి ఉన్న శివపార్వతులను దర్శించుకొని వెళ్లారు. ఆలయ అభివృద్ధికి కూడా తమ వంతు సహాయసహకారాలు అందజేసారు. శివాంశ సమితి, ఆలయ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఆలయంలో నిత్యపూజలు, ఉత్సవాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ మహాశివరాత్రి వేడుకలను కూడా ఘనంగా నిర్వహించే క్రమంలో వారం రోజులుగా కార్యాచరణ చేపట్టారు. కరపత్రాలను ముద్రించి ఆవిష్కరించడంతో పాటు మైకుల ద్వారా ప్రచారం చేస్తున్నారు. పట్టణానికి చెందిన సర్పంచ్‌తో పాటు పలువురు ముఖ్యులను సమావేశపరచి ఉత్సవాలను జయప్రదం చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. అదే విధంగా మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల వివరాలను కూడా ప్రకటించారు. ఈనెల 16న ఉత్సవాల ప్రారంభోత్సవ సూచకంగా ఆలయంలో పుణ్యాహవచనం, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తారు. ఉత్సవాల కొనసాగింపుగా 17న శైవతారాధ్యసేవ, రుద్ర, చండీ, నవగ్రహ, యోగినీభైరవ హోమాలు నిర్వహించనున్నారు. ఆ తెల్లవారి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో భక్తులకు శివపార్వతుల ప్రత్యేక దర్శనాలు, యదావిధి పూజలు నిర్వహించి ఆరోజు రాత్రి 8 గంటలకు శివపార్వతుల కళ్యాణోత్సవం, ఈ వేడుక అనంతరం 11 గంటలకు ఆలయ కాపరి వీరభద్ర హెచ్చరిక, అర్ధరాత్రి లింగోద్భవం ఆ తర్వాత రుద్రాభిషేకాలు నిర్వహించేందుకు నిర్ణయించారు. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ మహాశివరాత్రి ఉత్సవాలకు భక్తులు పెద్దెత్తున తరలిరావాలని శివాంశసమితి, ఆలయ కమిటి ప్రతినిధులు కోరారు.

# జూడో జాతీయ స్థాయికి ఎంపిక బుదరావుపేట విద్యార్థిని



ఖానాపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

జూడో జాతీయ స్థాయికి ఖానాపురం మండలంలోని బుదరావుపేట గ్రామానికి చెందిన తాళ్ల మనోహర్ కుమార్తె శ్రీజ ఎంపికైంది. కాగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం మోడల్ స్కూల్ చదువుతూ జూడో 40 కేజీల విభాగంలో కరీంనగర్‌లో నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన జాతీయ స్థాయికి ఎంపికైంది . చెన్నైకి బయటు దేరి వెళుతున్న శ్రీజను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సన్మానించారు. పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. తండ్రి ఆటో డ్రైవర్ అయినప్పటికి శ్రీజ పట్టుదలతో ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అంచలంచలుగా ఎదిగి జాతీయ స్థాయికి ఎదగడం ఖానాపురం మండలానికి పేరు తేవడం అందరికి గర్వకారణం అని ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మార్కెట్ మీజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, స్థానిక ఎంపిటిసి షేక్ సుభాన్ బి.మౌలానా, సొసైటి వైస్ చైర్మన్ వేణు కృష్ణకృష్ణ, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరులకు ఘన నివాళి

## ప్రెస్‌క్లబ్, చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

పుల్వామా ఘటనలో అమరులైన వీర జవాన్లకు నివాళులు అర్పిస్తూ స్థానిక ఏటూర్‌నాగారం ప్రెస్ క్లబ్, చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఆకులవారి ఘన్ పూర్‌నుంచి గాంధీ సెంటర్ వరకు కొవ్వొత్తులు చేత బూని జోహార్ అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహం వద్ద అమరవీరులను స్మరించుకుంటూ ఒక నిమిషం పాటు మౌనంపాటించి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సీఐ రాజు,ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ పుల్వామా వద్ద పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడిలో 40 మంది వీర జవాన్లు దేశం కోసం ప్రాణాలు అర్పించారని, వీర సైనికుల ఆత్మలకు శాంతి కలగాలని, వారి త్యాగం మరువలేనిదని కొనియాడారు. వీర జవాన్లను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఏటూర్‌నాగారం ప్రెస్ క్లబ్ మరియు చైతన్య యువజన సంఘం వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అఫ్జల్ పాషా,ప్రధాన కార్యదర్శి అలువాల శ్రీనివాస్, కోశాధికారి భట్టు గోపి, గౌరవ అధ్యక్షులు నూక ప్రభాకర్, ఉపాధ్యక్షులు బొల్లాని గౌరిశంకర్, లకుమయ్య, రాజేష్, ప్రచార కార్యదర్శి బోడ సత్యం, శేఖర్, పెండ్యాల ప్రభాకర్, వసంత రమేష్, కందకట్ల శ్రీనివాస్, చైతన్య యువజన సంఘం అధ్యక్షులు పిట్టల శ్రీను, కత్తెర శ్రీను,జాస్తి శ్రీకాంత్, దీన బంధవ స్వామి,వాహిద్, పిట్టల శివ, సర్దార్ పాషా, బీఆర్ఎస్ నాయకులు గద్దెపల్లి నర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, గ్రామ ప్రజలు, వర్తకులు తదితరులు పాల్గొన్నారు.

# కురవి జాతర ఏర్పాట్లుపై జేసి సమీక్ష

## పాల్గొన్న ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత



కురవి,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: కురవి జాతర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేసి మహాశివరాత్రి పర్వదినంలోపు జాతర ఏర్పాట్లను పూర్తిచేయాలని మహబూబాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ డేవిడ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని శ్రీభద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన జాతర సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కురవి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతరలో విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా విద్యుత్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిదంగా జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆర్టీసీ బస్టాండ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, అదేవిదంగా పంచాయతీపరిధిలో రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కళ్యాణమండపం వద్ద భక్తులు కళ్యాణాన్ని వీక్షించేందుకు కళ్యాణమండపాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అదేవిదంగా ఈ నెల 21న నిర్వహించే తెప్పోత్సవ కార్యక్రమం నందు పెద్ద చెరువు కట్ట వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఫైర్ అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 18న జరిగే జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్నందున అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో కొమురయ్య, ఆలయ ఈవో సత్యనారాయణ,చైర్మన్ బాదావత్ రామునాయక్,తహశీల్దార్ ఇమ్మానుయెల్, ఎంపిడివో సరస్వతి, కార్యదర్శి దివాకర్,ధర్మకర్తలు నాగిరెడ్డి,కొణతం విజయ్,వెంకట్రమణ,పలువురు ఎమ్మెల్యేకు జాతర ఆహ్వాన పత్రికను అందజేత మండలకేంద్రంలోని వీరభద్రస్వామివారి జాతర ఈ నెల 18న ప్రారంభం కావడంతో జాతరకు డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్‌ను ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ రామునాయక్, ధర్మకర్తలు నాగిరెడ్డి, కొణతం విజయ్, వెంకట్రమణ, రమేష్, శ్రీశైలం, రవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

## కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు దేవేందర్ గౌడ్



నడికూడ,ప్రభాతవార్త:

రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పేర్కొన్నారు.అధికారుల పర్యవేక్షణ లేకుండానే నర్సక్కపల్లి గ్రామంలో రోడ్డు పనులు జరుగుతున్నట్లు ఆయన ఆరోపించారు.నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో కోటి తొంబై ఐదు లక్షల రూపాయలతో రోడ్డు మంజూరు కావడం జరిగింది.గ్రామానికి వెళ్ళే రోడ్డు పాడై చాలా కాలంగా గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండడంతో రోడ్డు మంజూరయి పనులు జరుగుతున్నందున పలువురు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డు పనులు అధికారుల పర్యవేక్షణలో జరగడం లేదని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆరోపించారు.పనులు జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎవరూ పనులను పరిశీలించిన దాఖలాలు లేవని ఆయన అన్నారు.గ్రామంలో చేపట్టిన రోడ్డు పనులు కొన్ని కాలాల పాటు మన్నికతో ఉండేలా నాణ్యత పాటించాలని అధికారుల పర్యవేక్షణలో పనులు జరిగేలా చూడాలని దేవేందర్‌తో పాటు,అధికార పార్టీ మార్కెట్ డైరెక్టర్ భాషబోయిన కొంరయ్య మరియు పలువురు గ్రామస్తులు కోరడం జరిగింది.

# అంగన్వాడి సెంటర్‌లో ఐఎల్ఏ ట్రైనింగ్

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామంలో అంగన్వాడి సెంటర్‌లో మంగళవారం ఐఎల్ఏ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రావుల సరిత, సి.డి.పి.ఓ భాగ్యలక్ష్మి, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ బిక్షపతి, సూపర్‌వైజర్ ఎమ్.రోజారాణి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు. ఇందులో భాగంగా అంగన్వాడి సెంటర్‌లలో ఆరోగ్య లక్ష్మి భోజనం చేసే తల్లులకు కూర్చునేందుకు 20 కుర్చీలు గ్రామ సర్పంచ్ బహుకరించారు. ఈ సందర్భంగా సి.డి.పి.ఓ, సూపర్‌వైజర్,అంగన్వాడి టీచర్లు సర్పంచ్ సరితను సత్కరించారు.



# నాయీ బ్రాహ్మణ నడికూడ మండల అధ్యక్షుడిగా శ్రీను

నడికూడ,ప్రభాతవార్త:

నాయీ బ్రాహ్మణ సంఘం నడికూడ మండల అధ్యక్షుడిగా నాగవెల్లి శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు తూముల రఘువీర్ తెలిపారు.నడికూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో పరకాల మండల అధ్యక్షుడు తూముల బాబు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన జిల్లా,మండల కార్యవర్గానికి దన్యవాదాలు తెలిపారు.



# నీటి సరఫరాలో సాంకేతిక సమస్యలపై సమీక్షించిన మేయర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్

పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ ఆదేశాల మేరకు నీటి సరఫరాలో ఎదురయ్యే సాంకేతికపరమైన సమస్యలను గుర్తించి అధ్యాయన నివేదిక సమర్పించాలని నగర మేయర్ గుండు సుధారాణి, కమీషనర్ ప్రావీణ్యాలు అధికారులను ఆదేశించారు. మంగళవారం గ్రేటర్ పరిధిలోని కాకతీయ యూనివర్సిటీ (కేయూసీ) ఫిల్టర్ బెడ్ యందు హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై బోర్డు విశ్రాంత ఆపరేషన్ డైరెక్టర్ రవికుమార్, బల్దియా పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులతో కలిసి వారు సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు వాటి పరిష్కారం, ప్రతి రోజు నీటి సరఫరా, తదితర అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ వరంగల్ మహానగర నీటి సరఫరాపై సమీక్షించి సమస్యలను అధిగమించుటకు నీటి సరఫరాలో నిపుణులైన రవికుమార్‌ను వరంగల్ నగరానికి పంపించి క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ నిపుణుల బృందం కొన్ని రోజుల పాటు తాత్కాలికంగా నగరంలో ఉండి నీటి సరఫరా అధికారులతో కలిసి మహానగరంలోని 66 డివిజన్లలో నీటి సరఫరాకు సంబంధించి ఎదరవుతున్న సమస్యలైన వాల్వ్‌లు, లికేజ్‌లు, పైపులైన్లు, తక్కువ ప్రెషర్ గల ప్రాంతాలు తగినంత నీటి సరఫరా జరపాలని ప్రాంతాలను గుర్తించి, ప్రధానంగా విలీన గ్రామాల్లో నిరందేలా సాంకేతికపరమైన సమస్యలను అధ్యాయనం చేసి వాటి పరిష్కారానికి నిపుణుల సహకారంతో చర్యలు చేపట్టి సమస్యలను అధిగమించాలన్నారు. అనంతరం హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై బోర్డు రిటైర్డ్ డైరెక్టర్‌తో కలిసి పబ్లిక్ హెల్త్‌బల్దియా ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో దేశాయిపేట ఫిల్టర్‌బెడ్ పరిధిలో నీటి సరఫరాలో గల సమస్యాత్మక ప్రాంతాలను సందర్శించారు. ఈ సమావేశంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బి రిటైర్డ్ ఆపరేషన్ డైరెక్టర్ రవికుమార్, బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌కుమార్, పబ్లిక్ హెల్త్ బల్దియా ఈఈలు బి.ఎల్ శ్రీనివాసరావు, రాజ్‌కుమార్, సంజయ్‌కుమార్, డీఈలు నరేందర్, సంతోష్‌బాబు, రవికుమార్, సారంగం, రవీందర్, రవికిరణ్, ఏఈలు వర్క్ ఇన్స్పెక్టర్లు, ఫిల్టర్ బెడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# స్టేట్ యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పరమేష్ పటేల్

## కాపులు రాజకీయంగా ఎదగాలి

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:



కాపులు రాజకీయంగా ఎదగాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా మున్నూరు కాపు సంఘం మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య పటేల్ చేతుల మీదుగా కొరివి పరమేష్ పటేల్‌ని స్టేట్ యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామక పత్రం ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ త్వరలో వరంగల్ హన్మకొండ, ములుగు ఈ మూడు జిల్లాల్లో గ్రామ మండలం, మున్సిపాలిటీ డివిజన్లలో యూత్ కమిటీ వేసీ మూడు జిల్లాల్లో జిల్లా యూత్ కమిటీలు పూర్తి చేయాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో ఎంత మంది యువకులు, నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కాపులు యువతకు ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు గాను కొరివి పరమేష్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు, మున్నూరు కాపులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయగా, ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నాయకులు పరమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గైనని రాజ, స్టేట్ సెక్రటరి బండి కుమారస్వామి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరుకారి శ్రీధర్‌రావు, జిల్లాల మున్నురు కాపులు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పులో కొనసాగుతున్న ఆయుష్మాన్ భారత్

## ఆయుష్మాన్ భారత్‌తో దేశ స్థాయిలో ఆరోగ్య భద్రత

## దేశంలోని పేధ ప్రజలకు ఆరోగ్య సంజీవిని

## వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కంటెస్టెడ్ కుసుమ సతీష్ బాబు

వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 14:

భారత దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ దేశంలోని పేద ప్రజలకోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్‌ను వరంగల్ తూర్పులోని అన్ని డివిజన్ కేంద్రాల్లో ఏర్పాటు చేశామని ప్రజలు తప్పకుండా నమోదు చేసుకోవాలని వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఈ సంధర్బంగా నగరంలోని 32వ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఒంటెల ప్రసాద్, 25వ డివిజన్ లో సీనియర్ బిజెపి నాయకుడు ఆకారపు మోహన్ అధ్యక్షతన నిర్వహించిన ఆయిుష్మాన్ భారత్ నమోదు కేంద్రాలను కుసుమ సతీష్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 32వ డివిజన్‌లోని కోయ పూజారులు వృత్తిలో బాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఆలయాల పర్యటన, పూజలు జాతకాలు నిర్వాహన చేసే వారికి దేశ ప్రధాని ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. 167 రకాల వ్యాధులకు దేశంలోని ఏ హాస్పిటల్‌లో అయినా ఐదు లక్షల వరకు ఉచిత వైధ్యం అభిస్తుందని, దేశ పర్యటన చేవారికి ఎంతో సౌలభ్యంగా ఉంటుందని అన్నారు. 25వ డివిజన్‌లో ఆకారపు మోహన్ ఆద్వర్యంలో ప్రారంభం అయిన ఆయుష్మాన్ భారత్ సెంటర్‌లో స్థానిక ప్రజలు స్పందించి ఆయుష్మాన్ బారత్‌లో నమోదు చేయుంచు కోడానకి నగర ప్రజలు ముందుకు రావడం సంతోష కరమైన విషయమని అన్నారు. రాష్టంలోని ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు రాష్టం వరకు మాత్రమేనని కాని ఆయుష్మాన్ భారత్ లాంటి భీమా పథకాలు దేశంలోని అన్ని ఆష్టాల్లో చెల్లుబాటు అవుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కావాలనే పేద ప్రజలకోసం ప్రవేశ పెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తుందని దీనిని తెలంగాణ ప్రజలు గమనించాలని అన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో నమోదు చేసుకోడానికి వరంగల్ తూర్పు నియోజక వర్గంలో 24డివిజన్లలో ప్రతి ఒక్క డివిజన్‌లో మూడు రోజుల పాటు ఉచిత ఆన్‌లైన్ సేవలు అందిస్తామని తెలిపారు. ఆ తదనంతరం ప్రత్యేక కేంద్రం అందుబాటులో ఉంచుతామని దీనిక డివిజన్ స్థాయిలోని ప్రతి ఒక్క బూతు స్థాయి అధ్యక్షుడు స్థానిక ప్రజలకు ఆయుష్మాన్ భారత్ వచ్చేల చూడాలని విజ్ఞప్తి చేశారు.






# ఆందోళన వ్యక్తం చేస్తున్న ఇండ్ల నిర్వాసితులు

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్ల నిర్వాసితులు రోడ్డు కోసం ఇండ్లు కోల్పోవడానికి నిరాకరిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇండ్లు కోల్పోతున్న వారికి ముందుగా న్యాయం చేయాలని గ్రామానికి చెందిన బీజేవైఎమ్ నడికూడ మండల ప్రధానకార్యదర్శి కృపాకర్,కాంగ్రేస్ పార్టీ నడికూడ మండల అద్యక్షుడు బుర్ర దేవెందర్ గౌడ్ డిమాండ్ చేస్తున్నారు.గ్రామంలోని కొందరు ఇండ్లు నష్టపోతున్న నిరా వ్యసితులకు ఇండ్లు మంజూరు చేసి ప్రొసీడింగ్ పత్రాలు ఇవ్వగా కొందరు ఇల్లు కట్టుకున్నా బిల్లులు ఇంకా రాలేదని ఇండ్ల మంజూరిలో కూడా అందరికి న్యాయం జరగలేదని వారు తెలిపారు.గ్రామానికి రోడ్డు వేయడం అందరికి అవసరమేనని జరుగుతున్న రోడ్డు పనులు రాజకీయ నాయకుల స్వలాభాల కోసం కాకుండా అదరికి అవసరమయ్యేలా ఉండాలని పనులు నాణ్యతతో చేయాలన్నారు.అంతే కాకుండా గ్రామంలో చేస్తున్న పనుల్లో సంబందిత కాంట్రాక్టర్ వర్క్ అర్డర్ కాపీ,ఎస్టిమేట్ కాపీతో గ్రామ ప్రజల అభిప్రాయాలతో పనులు చేయాలని వారు తెలిపారు.






# ఉర్సు దర్గా ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

## కుల మతాలను అధిగమించడమే మనిషి మానవత్వం





ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ మహానగరం ఉర్సు కరీమాబాద్‌లోని హజ్రత్ మాషుకి రబ్బాని ఉర్సు దర్గా ఉత్సవాలకు దర్గా పీఠాధిపతులు నవీద్ బాబా, ఉబేద్ బాబాతో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఉత్సవాలకు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ ఉత్సవాలకు తాను హాజరవుతానని, అల్లా ఆశీర్వదం ప్రజలందరికి ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని ముఖ్యంగా ముస్లిం పెద్దలు ఉత్సవాల గురించి మమ్మల్ని సంప్రదించగానే మేము ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోయి ఎవరికి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సంవత్సరమే కాదు ప్రతి సంవత్సరం మరింత గొప్పగా ఉత్సవాలు నిర్వహిచంప విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. కులమతాలకు అతీతంగా అందరు కలిసి ఉండే ప్రాంతమే మన తూర్పు నియోజకవర్గం అని కులమత భేదాలు లేని సమాజమే ఓ దేవాయలం అని అన్నారు. ఉర్సు దర్గా అభివృద్ధికి తాను ప్రత్యేక చొరవ తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యేతో పాటు స్థానిక కార్పొరేటర్, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, పుర్కాన్, పాటు ఇతర డివిజన్ల కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, గోరంట్ల మనోహర్, దుబ్బ శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డికి విశ్రాంతి స్థల పరిశీలన

ఐనవోలు,ఫిబ్రవరి11,ప్రభాతవార్త

టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హత్ సే హత్ అభియాన్ పాదయాత్రలో భాగంగా ఐనవోలుకు రానున్న సందర్బంగా వర ్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్ మంగళవారం మండల కేంద్రంలో ఆయన కోసం విశ్రాంతి స్దలాన్ని పరిశీలించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్,నాయకులు కొత్తూరి సునిల్,యాకర సాంబయ్య, వెంకటేశ్వర్లు, పైండ్ల సంపత్, కుమారస్వామి, రాజు, అరూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి నిరంతర ప్రక్రియ



**- ఎమ్మెల్యేరాజయ్య**

**రఘునాథపల్లి, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :** అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో దొంగ మహిపాల్‌రెడ్డినడ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలానికి ఎంజీఎన్ఆరన ఈజీఎస్ నిధుల నుంచి 14గ్రామాలకు నూతన గ్రామపంచాయతీ భవనాలు, ఒక్కొక్కటి రూ.20లక్షల అంచనా వ్యయంతో మంజూరు కావడం జరిగిందన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండలంలోని లక్ష్మీతండా, సోమయ్యకుంటతండా, పొట్టిగుబ్బడి తండాలో నూతన గ్రామపంచాయతీలకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఖిలాషాపురం గ్రామంలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రఘునాథపల్లి గ్రామంలో రూ.1.25 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని రాజయ్య అన్నారు. నియోజకవర్గంలో ప్రతిపక్షాలు శూన్యమన్నారు. నియోజకవర్గానికి సంవత్సరానికి ఒకసారి వచ్చే ఆరుద్ర పురుగు వలె వచ్చిపోతుంటారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్, సర్పంచ్‌లు వయ్యాపుల లావణ్యకుమార్, కేతావత్ పార్వతి నర్సింహ, జెతురాం, పోకల శివకుమార్, పిఆర్‌డీఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలి



**- మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

**జనగామ టౌన్, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న పాదయాత్రకు అపూర్వ మైన స్పందన వస్తుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని ఆనాడు సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తే రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం రాబందుల్లా దోచుకుంటున్నారన్నారు. పరిపాలన చేయమని ప్రజ లు అధికారం ఇస్తే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించడంలో కేసీఆర్ విఫలమ య్యార న్నారు. పరిపాలన ఫామ్ హౌస్ నుంచి నడుపుతూ తెలం గాణను నవ్వులపాలు చేస్తున్నారని, రోజురోజుకు అనేక సమస్యలతో ప్రజలు సతమతం అవుతుంటే వాటికి పరిష్కారం చేయాల్సిన బాధ్యత ఉన్నా బాధ్యతారహితంగా వ్యవహరిస్తు న్నారని ఆరోపించారు. బుధవారం జనగామ జిల్లాలో జరిగే హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర దేవరుప్పుల నుంచి జనగామ జిల్లా లోకి ప్రారంభమవుతుందని కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**- పాలకుర్తిలో...:**

పాలకుర్తిలో జరిగే జోడు యాత్రకు విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగానికుమారస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రం లో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాత్‌సే హాత్‌జోడోయాత్ర నేడు ఉదయం 8గంటలకు దేవరుప్పుల నుంచి ప్రారంభమవుతుందని, ధర్మాపురం విస్నూరు మీదుగా పాలకుర్తిలో భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందనానరు. సభకు నియోజకవర్గంలోని ప్రజలందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భాస్కర్, అశోక్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ నుంచి బల్లెపు వెంకటనర్సింగరావు సస్పెండ్..!



**జఫర్‌గఢ్, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :** జఫర్‌గఢ్ మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ బల్లెపు వెంకటనర్సింగ రావును సస్పెండ్ చేయడం జరిగిందని పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని రామాల యంలో కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకుల సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మార్కెట్‌చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మాట్లా డుతూ గత నాలుగేళ్లుగా కాంగ్రెస్‌పార్టీలో కొన సాగుతూ ఆ రోజు నుంచి ఈ రోజు వరకు కుటుం బ సమస్యలు, తగాదాలు తప్ప పార్టీకి, ప్రజలకు ఊరుకు సేవచేసిన సందర్భాలు ఏమీలేవని తెలిపారు. తిడుగులో భూసమస్యలు జఫర్‌గఢ్‌లో అసైన్డ్ ల్యాండ్ భూముల సమసనయలు, ఆయన సొంత అవసరాల కోసం కోట్ల రూపాయలు ఉన్నాయని చెప్పి మాయమాటలు చెప్పి కాంగ్రెస్‌లో చొరబడి ఇప్పటివరకు కాంగ్రెస్‌పార్టీ ప్రస్తావన లేకుండా ఉండడం జరుగుతుందని, గత రెండుసంవత్సరాలుగా 22లక్షల రూపాయలు గ్రామపంచాయతీలో పనిచేయకుండా అక్రమంగా వాడుకోవడం జరిగిందని, దీంతో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం రాకూడదనే ఉద్దేశంతో అతడిని పార్టీనుంచి సస్పెండ్‌చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సదయ్యగౌడ్, మాజీ మండల అధ్యక్షుడు చిట్టిమల్ల కృష్ణమూరినత, ఉపసర్పంచ్ నంచర్ల లత యాదగిరి, వార్డుసభ్యులు మంచాల మమత, అనిల్, ఎల్లయ్య, సోమనారాయణ, ఎండి.హబీబ్, ఎండి.ముక్తారన అలీ,సిద్దం లింగయ్య, మామిడాల మధుబాబు, జిట్టబోయిన రవి

## విద్యుత్ సబ్‌స్టేషన్ తనిఖీచేసిన ఎన్‌పీడీసీఎల్ సీఎండి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :** ఎన్‌పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాలరావు రఘునాథపల్లి సబ్ డివిజన్, సెక్షన్ ఆఫీస్, ఈఆర్వో ఆఫీసులను, రఘునాథపల్లి 33/11కేవీ సబ్‌స్టేషన్‌ను మంగళ వారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా సీఎండి గోపాలరావు మాట్లాడుతూ రైతులకు అందిస్తున్న 3ఫేజ్ సరఫరా తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫీల్డ్ పరిశీలన రిజిష్టర్, వర్క్ కేటాయింపు రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. 33/11కెవి పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరులను తెలుసుకున్నారు. అందరు హెడ్‌క్వార్టర్‌లోఉండాలని, సమర్థవంతంగా పనిచేయాలని, వినియోగదారులకు ఎటువంటి ఆటంకం లేకుండా సరఫరా అందించాలని కోరారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ వేణుమాధవ్, డీఈ ఆపరేషన్ ఎం.ఎల్ఎన్.రెడ్డి, డీఈ ఐటీ అనిల్‌కుమార్, ఏడీఈ మనోహర్‌రెడ్డి, ఎస్ఏఒ జయరాజ్, ఏఏఒ హన్మంతనాయక్, ఏఈ రాహుల్, సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధి

**-సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి**



**బచ్చన్నపేట, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :** మండలకేంద్రం అభివృద్ధియే లక్ష్యంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కృషిచేస్తున్నారని బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి సీడీపీ ద్వారా రూ.3లక్షల నిధులను బీరప్ప గుడి వద్ద హైమాక్స్ లైట్లు, వైకుంఠధామం వద్ద హైమాక్స్‌లైట్లు, పాత బస్టాండ్ నుంచి వైకుంఠ ధామం వరకుగల విద్యుత్ స్తంభాలకుగాను 26డిజిటల్ లైట్లను వేసినట్లు తెలిపారు. దీంతోపాటుగా వైకుంఠ ధామం వరకు సీసీరోడ్డు ముందస్తుగానే పూర్తి చేశామన్నారు. ఇందిరానగర్‌లో భగీరథ వాటర్ ట్యాంక్ ప్రారంభానికి సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా మరిన్ని సీసీరోడ్లు, సంక్షేమ పథకాలను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డుసభ్యులు, పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్ సిబ్బంది ఉన్నారు.

**జనగామ వార్త**

## జేసీబీ దొంగల అరెస్ట్ రెండు జేసీబీలు స్వాధీనం

**-పరారీలో ఒకరు**

**-వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం**

**జనగామ, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :**



జేసీబీలను దొంగతనం చేసిన నిందితుడిని జనగామ పోలీసులు అరెస్టు చేసినట్లు డీసీపీ పి.సీతారాం తెలిపారు. మంగళవారం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేసీబీ నిందితుల వివరాలను వెల్లడించారు. హర్యానా రాష్ట్రం లోహిన్గా కలాన్ గ్రామంకు చెందిన ఎండి.సాల్వే బతుకుదెరువుకోసం 12సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రానికి వచ్చి జేసీబీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారని, ఈ క్రమంలో గత కొంతకాలంగా ఎక్కడ పనిదొరకకపోవడంతో చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జేసీబీ డ్రైవర్‌గా పనిలో చేరారు. అక్కడ పనిచేసిన యజమాని సరైన జీతం ఇవ్వకపోవడంతో కుటుంబాన్ని పోషించుకోవడం ఇబ్బందిగా మారినందున ఎలాగైనా డబ్బులుసంపాదించాలనే ఉద్దేశంతో చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోనే బీజాపూర్‌లో పనిచేసిన యజమాని వద్దనుంచి ఇద్దరు ఆ జేసీబీ వాహనాన్ని దొంగిలించి జనగామకు తీసుకవచ్చి జనగామ చుట్టుపక్కల జేసీబీ నడిపేవారని తెలిపారు. అనంతరం మరో వ్యక్తి ఎండి.షాకీన్ కూడా ఒక జేసీబీ కావాలని 2022 సంవత్సరం ఆగస్టు నెలలో ఇద్దరు జనగామలోని సూర్యాపేట రోడ్డులో కెనాల్‌లో పనిచేస్తుండగా అక్కడ ఒక జేసీబీ పార్కు చేసి ఉండడాన్ని గమనించి ఆ జేసీబీని దొంగిలించి జనగామ శివారు ప్రాంతమైన చంపక్‌హిల్స్ వద్ద వదిలేసి సొంత రాష్ట్రానికి వెళ్లిపోయారు. ఈ క్రమంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో భాగంగా పోలీసులకు ఎండి.సాల్వే పట్టుపడగా, మరో నిందితుడు ఎండి.షాకీన్ పరారీలో ఉన్నాడని డీసీపీ తెలిపారు. కాగా, సాల్వే వద్ద 60లక్షల విలువగల రెండు జేసీబీలను సీజ్‌చేసి పట్టుబడిన నిందితుడిని కోర్టులో రిమాండ్ చేయడం జరిగిందని డీసీపీ తెలిపారు. కేసును చాకచక్యంగా చేధించిన జనగామ పోలీసులను డీసీపీ అభినందించారు. సమావేశంలో ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎస్ఐలు రఘుపతి, ఎండి.సల్మాన్‌పాషాతోపాటు క్రైమ్ సిబ్బంది ఉన్నారు.

## వారంలో ట్రాఫిక్ సిబ్బంది

**-డీసీపీ పి. సీతారాం**



**జనగామ, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :** వారంలో జనగామకు ట్రాఫిక్ సిబ్బంది రానున్నారని జనగామ డీసీపీ పి.సీతారాం తెలిపారు. బుధవారం జనగామ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనగామలో వాహనాల రద్దీతోపాటు ద్విచక్రవాహనాలు పరిమితికి మించి వేగంతో వెళ్లడంపై పోలీసులు వాటికి కళ్లెం వేసేందుకు జనగామకు ట్రాఫిక్ ఎస్ఐ, కానిస్టేబుళ్లను అందించాలని సీపీని కోరగా సీపీ వెంటనే ట్రాఫిక్ పోలీస్ విభాగాన్ని మంజూరు చేశారని డీసీపీ తెలిపారు. వారంలో ట్రాఫిక్ పోలీస్ విభాగం వారు జనగామకు చేరుకుంటారని, ఇక వారు ట్రాఫిక్ నియంత్రణ, అతివేగంగా వెళ్లే వాహనాలపై కేసుల నమోదు చేయడంతోపాటు వాహనాల పత్రాలు, ఇన్సూరెన్స్‌లు పూర్తిస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని డీసీపీ తెలిపారు. సమావేశంలో ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రఘుపతి పాల్గొన్నారు.

# కాటారం వార్త

# విద్యార్థులపై కపట ప్రేమ చూపిస్తున్న పుట్ట మధు

**-ఎన్నికలు దగ్గరపడుతుంటే విద్యార్థుల ఆకలి గుర్తొచ్చిందా..?**

**-విమర్శించడం కాదు..అభివృద్ధిలో పోటీ పడాలని హితవు..**

**-విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ధ్వజం**

*కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



విద్యార్థులపై కపట ప్రేమ చూపిస్తున్న పుట్ట మధు, గత నాలుగు సంవత్సరాలుగా గుర్తుకు రాని విద్యార్తుల ఆకలి, ఎన్నికలు దగ్గరపడుతుంటే గుర్తుకు వచ్చిందా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. హత్యారోపణలు ఎదుర్కోంటున్న పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఛైర్మన్ తుల్సేగారి శ్రీనివాస్ జైలులో ఉండగా ట్రస్ట్‌కి నిధులు ఎవరూ విడుదల చేస్తున్నారని ప్రశ్నించారు. కేవలం నాలుగు సంవత్సరాలలో ఎన్నో ఆస్తులను కూడ బెట్టి సొంత ఇల్లు లేదని. కానీ ప్రసుత్తం మాత్రం ఇంద్ర భవనం లాంటి ఇల్లు కట్టి విలాసవంతమైన జీవితాన్ని ఎలా అనుభవిస్తున్నావన్నారు. శ్రీధర్‌బాబుకు అక్రమ ఆస్తులు లేవని, రౌడీ రాజకీయం చేయడం రాదన్నారు. కాటారం మండలంలో శ్రీధర్‌బాబు ఎన్నో విద్యాసంస్థలను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. అందుకే ఓటు వేస్తే అభివృద్ధి కోసం కృషి చేస్తారని కాటారం ప్రజలు ఓటు వేస్తున్నట్లు హితవు పలికారు. పుట్ట మధు ఓడిపోయిన 3సంవత్సరాలలో మానేరు బ్రిడ్జి కూడా దాటలేదని, ఎన్నికలు వస్తున్నాయని సేవ కార్యక్రమాలు మొదులు పెడుతున్నారని, ఇన్ని రోజులు గుర్తుకు రాని విద్యార్థుల ఆకలి నవేవలం ఈరెండు నెలల్లోనే భోజనం పెట్టాలని గుర్తుకు వచ్చిందా అని అన్నారు. అధికారంలో ఉండి శ్రీధర్‌బాబును విమర్శించడం తగదని అభివృద్ధిలో పోటీపడాలని హితవు పలికారు. జెడ్పీ ఛైర్మన్ సహయ మంత్రి హోదా అని చెప్పుకుంటూ నియోజకవర్గ పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ బ్యాక్ వాటర్ వల్ల నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం తరపున ఎందుకు నష్టపరిహారం ఇప్పించలేదన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు పేదవడినని , అంబలి, అటుకులు తింటున్న అని చెప్పి గెలిచిన కొద్ది రోజుల్లోనే ఎక్కడలేనన్ని ఆస్తులు కూడబెట్టి హత్య రాజకీయాలు చేసిన పుట్ట మధుని మంథని ప్రజలు మరోసారి నమ్మి మోసపోరని ఆరోపించారు. దుద్దిళ్ల కుటుంబంతోనే మంథని నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డు మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు తెప్పెల దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చీమల వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, కొత్తపల్లి సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్, ఎంపిటీసీ రూప-ఓంసింగ్, మాజీ సర్పంచ్ పాగే వీరమల్లు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మేడిపల్లి కిరణ్, గడవేని దేవేందర్, కొమురయ్య, వినయ్, పోటు సమ్మిరెడ్డి, బానక్క, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

*కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని వీరాపూర్ గ్రామంలో వెనుగంటి తిరుపతి రెడ్డి అనారోగ్యంతో మరణించగా బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు వారి పార్థీవ దేహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతని వ్యక్తం చేశారు. అలాగే ఒడిపిలవంచ గ్రామంలో ఇసునం పోషమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న వావిల్ల గీతను, గుమ్మళ్లపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన సోనపెల్లి రామక్క కుటుంబాలను పుట్ట మధు పరామర్శించారు. వారితో పాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, కాటారం సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, నరివెద్ది శ్రీనివాస్, సీనీయర్ మహిళా నాయకురాలు శ్రీలక్ష్మీ చౌదరి తదితరులు ఉన్నారు.

## ఆదమరిస్తే అంతే సంగతి..!

**-ప్రమాదకరంగా ఉన్న రోడ్డు...**

**-నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు**

**-వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్**

*కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని ఒడిపిలవంచ నుండి జాదరావుపేటకు వెళ్లే ప్రధాన రహదారి వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు కోతకు గురై రోడ్డు ప్రమాదకరంగా మారింది. ఆదమరిస్తే మాత్రం పెద్ద ప్రమాదం జరుగక తప్పదు. నెలలు గడుస్తున్నా కానీ అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడం శోచనీయమని కాంగ్రెస్ నాయకులు చీమల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే త్వరితగతిన రోడ్డు మరమ్మతులు చేపట్టి వాహన చోదకులతో పాటు ప్రయాణీకుల సౌకర్యానికి పాటుపడాలని చీమల రాజు డిమాండ్ చేశారు.

## వికలాంగునికి ట్రై సైకిల్ అందజేత

*మహాముత్తారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా చేతుల మీదుగా జిల్లాలోని మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామానికి చెందిన జీవిత కాల శారీరక వికలాంగత్వంతో బాధపడుతున్న జాడీ రాజయ్యకి బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్‌ను మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు, ఇతర అధికారులకు ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**-కాటారం-3 యంపిటీసీ జాడీ మహేశ్వరి**

*కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కాటారం-3 యంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్ అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా కంటి పరీక్షలు చేసుకొన్ని కొంతమందికి కంటి అద్దాలు ఆర్డర్ పెట్టిన వారికి కండ్లజోడ్లు రావడంతో యంపిటీసీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి రెడ్డి పార్థీవ దేహన్ని మోసిన చల్ల

*కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన వెనుగంటి తిరుపతి రెడ్డి సోమవారం మరణించగా వారి నివాసానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి వెళ్లి తిరుపతి రెడ్డి పార్థీవ దేహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం పాడె మోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈపరామర్శలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## త్వరితగతిన ప్రగతి పనులు పూర్తి చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్**

*మహాముత్తారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



మన ఊరు – మన బడి పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్ ఆదేశించారు. మంగళవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. బిల్లుల విషయంలో చాలా మంది అపోహాలతో ఉన్నారని, కానీ ఎవరూ కూడా అలాంటి కలత చెందకుండా వెంటనే పనులను పూర్తి చేయాలన్నారు. బిల్లులను కూడా వెంటనే పెట్టడం జరుగుతుందని తెలిపారు. కాగా గతంలో పని చేసిన పిఆర్ ఏఈ రమేష్ గ్రామ పంచాయతీ ఎంబి రికార్డు చేసి డబ్బులు ఇవ్వమంటూ ఇబ్బందులు పెడుతున్నారని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈమేరకు డబ్బులు ఎవ్వరికీ ఇవ్వొద్దని జిల్లా అదనపు కలెక్టర్ దివాకర తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ ఎల్.శారధ, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్, పిఆర్ డిఈ శేషగిరి రావు, ఏఈ సురేష్, ఏపిఓ శ్రీనివాస్, సర్పంచ్‌లు దూలం మల్లయ్య గౌడ్, జాడీ రాజయ్య, బూషి దేవేందర్ రెడ్డి, రత్నం బక్కయ్య, ముత్యాల రాజు యాదవ్, చీడెం సుగుణ, ఏఎంసీ ఛైర్మన్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలి

**-గండ్ర సత్యనారాయణ రావు**



*చిట్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన కొనసాగిస్తున్నాయని, ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగట్టాలని టిపిసీసీ కార్యవర్గ సభ్యుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఈమేరకు గండ్ర సత్యనారాయణ రావు చేపట్టిన హత్ సే హత్ జోడో పాదయాత్ర మంగళవారం మండలంలోని చింతకుంట రామయ్యపల్లి, కైలాపూర్, శాంతినగర్ గ్రామాలలో సాగింది. ఆయా గ్రామాలలో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. ప్రజలతో మమేకమై గ్రామాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..తమ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రతో బిజేపి, బిఆర్ఎస్ పార్టీల్లో వణుకు పుట్టిందని చెప్పారు. ఎనిమిది ఏండ్ల పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని విమర్శించారు. పారిశ్రామిక అభివృద్ధి ముసుగులో అదానీ అంబానీలకు పార్టీలు కొమ్ము కాస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈనెల 21, 22 తేదీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జోడో యాత్ర కొనసాగుతుందన్నారు. పార్టీ జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# బెస్తం చెరువులో అంబేడ్కర్ భవణం నిర్మించాలి

**కలెక్టర్‌కు వినతి పత్రం**

**అందజేసిన ఐక్యవేదిక సభ్యులు**



*మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 14:*

వరంగల్ ఖమ్మం హైవేపై ఉన్న బెస్తం చెరువును ఆనుకుని ఉన్న రెండెకరాల ప్రభుత్వం స్థలంలో డా.అంబేడ్కర్ భవనం నిర్మించాలని సోమవారం అంబేడ్కర్ ఐక్య వేధిక ప్రతినిధుల బృంధం ఆద్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ హన్మకొండ అంబేడ్కర్ భవనం తరహాలో వరంగల్ లో నిర్మించాలని ఈ విషయంలో ఇప్పటికే వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్‌ను, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌లను కలిసి వినతి పత్రం ఇచ్చామని అన్నారు. సోమవారం కలెక్టర్‌తో పాటు కుడా ఛైర్మన్ సందర్ రాజన్, నగర కమీషనర్ ప్రావీణ్య, నగర మేయర్ శ్రీమతి గుండు సధారాణిలను కలిసి విజ్ఞప్తి చేశామని అన్నారు. అంబేడ్కర్ భవనం నిర్మానానికి అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సుముకంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ ఐక్య వేధిక అధ్యక్షుడు ఎర్ర విజయ్‌కుమార్, తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెద్దల కుమార్, మాల మహానాడు ఉపాధ్యాక్షులు మన్నె బాబురావు, మాదిగ పంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చింత ప్రకాష్, ఎస్సీ ఎస్టీ సంక్షేమ ఐక్య వేధిక అధ్యక్షుడు గబ్బెట బాబు, ఖిలా వరంగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డె పల్లి ప్రకాశ్, బిఆర్ఎస్ 43వ డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స్పందన్ గౌడ్, ఐక్య వేదిక ప్రతినిధులు డానియేల్, క్రాంతి, బిక్షపతి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మండల కబడ్డీ జట్టుకు దుస్తులు పంపిణీ

*భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 14:*

ఈ నెల 16న మండల కేంద్రంలోని గట్ల నర్సింగాపూర్ పాఠశాల మైదానంలో నిర్వహించే మోహ్మద్ నజీర్ ఖాన్ మెమోరియల్ ఇంటర్ జోనల్ కమ డిస్ట్రిక్ట్ కబడ్డీ చాంఫియన్ కు భీబదేవరపల్లి మండల కబడ్డీ జట్టు క్యాంపు నిర్వహించారు. మండల జోన్ కబడ్డీ జట్టుకు జోన్ అధక్షులు సంపత్ రావు కబడ్డీ కిట్లను టీ షర్ట్‌లను తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా గ్రందాలయ ఛైర్మన్ మహ్మద్ అజీజ్ ఖాన్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. జోన్ పెక్రెటరి పి.సునీల్ కుమార్, మాజి ఎంపిపి సంగ సంపత్, మండల గౌరవ అధ్యక్షులు ఎస్.రవిందర్, శ్రీనివాస్, ఉపాద్యాక్షులు కరుణాకర్, వెంకటస్వామి, సీనియర్ క్రీడాకారులు వంగ మల్లన్న గౌడ్, ఐ.సంపత్, కానిస్టేబుల్ మొగిళి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన చీఫ్‌విప్

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

కార్మికులు సంక్షేమం వారి అభ్యున్నతికై హనుమకొండ జిల్లాకు కార్మిక భవన్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మర్యాదపూర్వకంగా కలిశారు. కార్మిక మాసోత్సవాలలో భాగంగా కార్మిక భవన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసిఆర్‌కి విన్నవించడంతో దయా హృదయంతో స్పందించిన కార్మిక పక్షపతి ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీ సమావేశాలలో ప్రతి జిల్లాలో ఒక్క కార్మిక భవన్ ఏర్పాటు చేసేందుకు ఆమోదించడంతో అసెంబ్లీ ఆవరణంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ కార్మిక సంఘ నాయకులతో కలిసి సీఎం కేసిఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగ సంఘాల ఉపాధ్యక్షులు పుల్ల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర భవన్ నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు ఎంజాల మల్లేషం, పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్సు పోస్టులకుసంబంధించి ప్రొవిషనల్ జాబితా ప్రదర్శన

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల ప్రధాన పర్యవేక్షణాధికారి సమక్షంలో జిల్లా పరిధిలోని 9 స్టాఫ్ నర్సు పోస్టులను అవుట్‌సోర్సింగ్ పద్ధతిన నియమించేందుకు 5.11.2022 న జారీ చేసిన నోటిఫికేషన్ ఆధారంగా ధరఖాస్తులు చేసుకున్న వాటిలో నుంచి అర్హత పొందిన వాటిని ప్రదర్శించారు. ఇందుకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే లికిత పూర్వకంగా తమకు తెలియజేయాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు నాయక్ తెలిపారు. తమ కార్యాలయంలో నోటీస్ బోర్డులో ప్రదర్శించామని, ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు అభ్యర్థులు తమ అభ్యంతరాలను తెలియజేయాలని కోరారు.

## గ్రూప్స్‌కోసం ఎస్సీ యువతకు ఉచిత శిక్షణ

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*

ఎస్సీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్ 2, 3, 4 పోటీ పరీక్షలకు ఎస్సీ యువతకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని, ఇందుకోసం ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి అనసూర్య తెలిపారు. మొత్త వందమంది అవకాశం ఉందని, అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ నెల 18వ తేదీ వరకు అవకాశం ఉన్నందున అర్హులైన వారందరూ ధరఖాస్తులు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం కొత్తగూడెం అసిస్టెంట్ సోషలన వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్‌రావు 9908365966, భద్రాచలం, పాల్వంచ డివిజన్ల అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శివభాస్కర్ - 9441079188 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# జయశంకర్ వార్త

**భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు**

## లక్ష్మారెడ్డిపల్లిలో కోతుల స్వైర విహారం

**-కోతుల దాడిలో మహిళకు తీవ్ర గాయాలు**

*గణపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో ఇంట్లో నుండి బయటకు వస్తున్న సాధు సరోజనపై ఒక్కసారిగా కోతుల మంద దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. ఆమె కుడి కాలును కరవడంతో రక్తస్రావం కావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఇటీవల కాలంలో కోతులు గ్రామంలోని ఇండ్లలో దూరి వస్తువులను చిందర వందర చేయడమే కాక పలువురిని గాయపరిచిన గటనలు అనేకం ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు పట్టించుకొని కోతుల భారి నుండి మమ్మల్ని కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## రోబో సాండ్ యూనిట్‌ని సందర్శించిన నారాయణ పాఠశాల విద్యార్థులు

*గణపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని శ్రీ నారాయణ పాఠశాల విద్యార్థులు పారిశ్రామిక పర్యటనలో భాగంగా మందారిపేటలోని అరోబో సాండ్ యూనిట్‌ని మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా యూనిటన ఇంజనీర్ అఖిల్ పరిశ్రమ పనితీరు అంశాలపై విద్యార్తులకు వివరించారు. విద్యార్థులు టెక్నిషీయన్లు, ఇంజనీర్‌లు వివరించి సందర్శనకు సేకరించారు. యూనిట్ పని వ్యవస్థను అర్ధమయ్యేలా వివరించిన పరిశ్రమ యజమాన్యానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో ఉపాధ్యాయులు స్వామి, రాజేష్, రాజ్‌కుమార్, ఎజాజ్, ప్రిన్సిపాల్ స్రవంతి, కరస్పాండెంట్ భానుచందర్, డైరెక్టర్ రవి పాల్గొన్నారు.

## నవాబుపేట గ్రామంలో అభివృద్ధి పనులు భేష్

**-క్వాలిటీ కంట్రోల్ అధికారి ధరమ్ సింగ్**

*చిట్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

మండలంలోని నవాబుపేట గ్రామంలో చేపట్టిన పల్లె ప్రగతి పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారి ధరమ్ సింగ్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. రాష్ట్ర స్థాయి గ్రామ పంచాయతీల సందర్శనలో భాగంగా పల్లె ప్రగతి పనులను పరిశీలించడం జరిగిందని అధికారులు తెలిపారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను తిలకించి సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ-రత్నాకర్ రెడ్డిని ప్రశంసించారు. నర్సరీ, డ్రైనేజీ, శానిటరీ వర్క్స్, పాఠశాల, గ్రామ పంచాయతీ భవనం, ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ తదితర పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నవాబుపేటలో జరిగిన అభివృద్ధి పనులను ఆదర్శంగా తీసుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో నిలపాలని ధరమ్ సింగ్ తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సుచరిత రెడ్డి, ఈసీ రంజిత్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ భద్రయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన



**మధిర, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పలు ఆరోగ్య పథకాలతో పాటు వివిధ దీర్ఘకాలిక జబ్బులు, కాన్సర్, బీపీ, షుగర్‌పై దెందుకూరు పీహెచ్‌సీ వైద్యధికారి పృథ్వి ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు మంగళవారం నిర్వహించారు. మధిర 2బస్తీ దవఖానా పరిధిలో ఎస్సీ కాలనీ వాటర్ ట్యాంక్ పార్కు పరిధిలో హెల్త్ మేళాలో భాగంగా ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి క్యాన్సర్ వ్యాధిపై సంపూర్ణంగా అవగాహన కల్పించారు. మధిర 1 సబ్ సెంటర్ పరిధిలో బాలికల హైస్కూల్ విద్యార్ధిని విద్యార్థులకు సర్వాయికల్ క్యాన్సర్‌పై వివరించి, ఆహార నియమాలను పాటించడంతోపాటు పాస్ట్‌పుడ్‌లు తినడం వలన అనర్ధాలను వివరించారు. అదే విధంగా మడుపల్లి మహాదేవపురం, దెందుకూరు, ఖమ్మంపాడు సబ్ సెంటర్‌లో స్కూల్‌లో కాలనీలో పలు చోట్ల హెల్త్ అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బందితో పాటు ఆయా పాఠశాల హెచ్‌ఎం, సిబ్బంది, ఆశా ఐకేపీ, అంగన్వాడీలు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 17న ఊట్కూర్ సామాజిక కేంద్రం వార్షికోత్సవం

**కామేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
కామేపల్లి మండలం ఊట్కూరు సామాజిక కేంద్రం 8వ వార్షికోత్సవంను ఈ నెల 17న ఉదయం 10గంటలకు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డా॥ సామినేని రాఘవులు మంగళవారం తెలిపారు. వేడుకల్లో భాగంగా మృత్తిక దినోత్సవం, అంతర్జాతీయ మిల్లెట్స్‌పై చర్చ జరుగుతుందన్నారు. ఎల్‌వోఆర్టీ సీఈవో డా7 ముత్యాల రామయ్య అధ్యక్షతన జరిగే వేడుకల్లో డా॥ మర్రి సత్యనారాయణరెడ్డి, సాగుబడి డెస్క్ నిర్వాహకులు పి రాంబాబు, కెవికె సలహాదారు మల్లికార్జున్‌రెడ్డి, జేడీఏ విజయనిర్మల, ఏవో బి తారాదేవి, ప్రముఖ శాస్త్రవేత్తలు, రైతు నేస్తం , రైతు రత్న అవార్డు గ్రహీతలు, నృత్య కళాకారుని ఏ ఇందు, సర్పంచ్ కోడెమ్ సులోచన, ఎంపీటీసీ ఏపూరి హేమమాలిని తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. రైతులు, రైతు ప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కామేలిపల్లఓ స్వస్థమన్, స్వస్థఘుర్ పై ముమ్మర ప్రచారం



**కామేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
ప్రతి నెల 14వ తేదీన అన్ని ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో ఆరోగ్య మేళాలు నిర్వహించడబుతున్నాయి. శారీరక, మానసిక శ్రేయస్సు, పర్యావరణ అనుకూలమైన రవాణా గురించి అవగాహన పెంచడానికి న్యూఢిల్లీలోని అన్ని ఎబి - హెచ్‌డబ్ల్యుసి మంగళవారం సైకిల్ ఈవెంట్‌లు సీవైసీఎల్ఎటీహెచ్‌వోఎన్ నిర్వహించారు. అన్ని హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ (ఎబి-హెచ్‌డబ్ల్యుఎడి) యోగా, జుంబా, లెఇకన్నలైషన్, నిక్షయ్‌పోషణ్ అభియాన్, నాన్ కమ్యూనికేబుల్ డీసీజెస్ స్కీనింగ్, డ్రగ్ డిస్ట్రిబ్యూషన్, వంటి కార్యకలాపాలు ఈ ఆరోగ్య మేళాలలో భాగంగా జరిగింది. ఈ ప్రోగ్రాంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డా॥ రాంబాబు, కామేపల్లి డా॥ చందన, హెచ్ఈవో బి దూప్‌సింగ్, ఏఎన్ఎం ఉష, ఆశాలు పాల్గొన్నారు.

## అన్ని అకౌంట్‌లకు ఒకే పాస్‌వర్డ్ వాడకూడదు

### -సైబర్ నేరాల పట్ల బాధ్యులవుతారు

### -జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవర్

**మహబూబాబాద్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరు అన్ని బ్యాంకుల ఖాతాలకు ఒకే పాస్‌వర్డ్ వాడడం వలన సైబర్ నేరం జరుగడానికి బాద్యులకు కారణమవుతారని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఇటువంటి నేరాలు మీకు జరిగి సైబర్‌నేరస్థల చేతిలో మోసపోయిట్లైతే వెంటనే ఎన్‌సిఆర్‌పి పోర్టల్, హెల్ప్‌లైన్ 1930, డయల్ 100కి సమాచారం ఇచ్చి దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

## కులరహిత సమాజం కోసం పాటుపడాలి



**మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:**
కుల,మతాంతర వివాహాలు చేసుకున్న వారు ఆదర్శంగా ఉండి కులరహిత సమాజం కోసం పాటుపడాలని, రాజ్యాంగ నిర్మాణ అంబేద్కర్ కలలు కన్న కులరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని వైద్యులు నేతావత్ వెంకన్న అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని కెవిపిఎస్ కార్యాలయంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదర్శవివాహాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రేమ వివాహాలను ప్రోత్సహించాలని, చైతన్యవంతమైన కార్యాక్రమాలు నిర్వహించాలని అన్నారు. సామాజిక స్పృహ కలిగిన సంఘాలల్లో కెవిపిఎస్ కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. అనంతరం ఆదర్శవివాహాలు చేసుకున్న దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ,ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు చాగంటి ప్రభాకర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు యనమల కిరణ్,దుడ్డెల రాంమూర్తి, నాయకులు మందుల మహేందర్, శేషం భిక్షం, బివైఎఫ్ఐ నాయకులు ఎండి రజాక్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయికుమార్, మచ్చ వెంకన్న, రాగం రాంబాబు తదితరులు ఉన్నారు.

## గిరిజన వసతిగృహంలో సమస్యలతో ఇబ్బందులు

### -సౌకర్యాలు కల్పించాలని అధికారులకు విద్యార్థుల విన్నపం



**మహబూబాబాద్(నెహ్రూసెంటర్),ఫిబ్రవరి14,ప్రభాతవార్త:**
గిరిజన సంక్షేమశాఖ వసతిగృహాలల్లో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటి పరిష్కారం కోసం అధికారులు చొరవచూపాలని వసతిగృహాల విద్యార్థులు విన్నవించుకున్నారు. మంగళవారం గిరిజన సంక్షేమశాఖ కార్యాలయ సూపరింటెండెంట్ నాగసాగర్ జిల్లా కేంద్రంలోని రైల్వేగేట్ సమీపంలో ఉన్న గిరిజన సంక్షేమశాఖ కళాశాల వసతిగృహాన్ని సందర్శించి భోజనం, మరుగుదొడ్లు, కళాశాల విద్యార్థుల గదులు, చుట్టూ పరసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులు విన్నవించిన ప్రతి విషయాన్ని తెలుసుకొని అక్కడే ఉన్న వసతిగృహ వార్డెన్‌కు పలు అంశాలపై సూచనలు చేశారు. అలాగే ఆయన మాట్లాడుతూ.. గతంలో ఇందిరాకాలనీ సమీపంలో కళాశాల విద్యార్థులకు వసతిగృహం ఉండేదని మళ్లీ అక్కడకే మార్చాలని కోరడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## 16న మహిళా చెస్‌చాంపియన్‌షిప్ పోటీలు

**మహబూబాబాద్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:**
మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 16వ తేదీన సోషల్ వెల్ఫేర్ మహిళల జూనియర్ కళాశాలలో మహిళలకు చెస్‌చాంపియన్‌షిప్(చదరంగం) పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి బి.అనిల్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు కేసముద్రంరోడ్‌లోని సోషల్ వెల్ఫేర్ మహిళల జూనియర్ కళాశాలలో ఉదయం 10గటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రథమ, ద్వితీయ స్థానాలలో గెలుపొందిన మహిళలకు ఈ నెల 17న యల్‌బిస్టేడియం హైద్రాబాద్ నందు రాష్ట్రస్థాయిలో జరిగే చెస్‌చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తిగల వారు తమ పేర్ల నమోదుకు అధికారి జ్యోత్స్న,సెల్ నెంబర్:6281954342ను సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా సంత్‌శ్రీసేవాలాల్‌మహరాజ్ 284వ జయంతి

### -పూజలు చేసిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్



**మహబూబాబాద్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:**
మహబూబాబాద్ జిల్లాలోని సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం శివారు ప్రాంతంలో ఉన్న సంత్‌సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పాల్గొని బోగ్‌బండారో కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్యదైవం అయిన సంత్‌శ్రీసేవాలాల్ జయంతిని నిర్వహించుకోవడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

## శివరాత్రికి ముస్తాబవుతున్న శివాలయాలు

**మరిపెడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:**
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని అబ్బాయిపాలెం, తానంచర్ల,చిల్లంచర్ల,మరిపెడ గ్రామాలలోని శివాలయాలు ముస్తాబవుతున్నాయి. ఈ నెల 18న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఆయా గ్రామాల ఆలయ నిర్వహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## సబ్‌జైల్‌ను సందర్శించిన జువైనల్ బోర్డు సభ్యులు



**మహబూబాబాద్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:**
సబ్‌జైల్‌లో 18సంవత్సరాలలోపు పిల్లలను బాలనేరస్థులను ఉంచకూడదని ఎవరైనా అలాంటి వారు ఉంటే వెంటనే వారిని జువైనల్‌హోంకు తరలించాలని జువైనల్‌బోర్డు సభ్యులు అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని సబ్‌జైల్‌ను ఉమ్మడివరంగల్‌జిల్లా జువైనల్ జస్టిస్‌బోర్డు సభ్యులు మెరుగు సుభాష్ సబ్‌జైల్ పరిసరాలను, రిజిస్టర్‌లను పరిశీలించారు. జైల్ సిబ్బంది, ఖైదీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివిధ బ్యారక్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ హోం సూపరింటెండెంట్ రమణమూర్తి, కరీంనగర్ జిల్లా ప్రొఫెషన్ అధికారి యాసిన్‌అహ్మద్, జైల్ సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాస్‌రావు, అధికారులు, సిబ్బంది కుమారస్వామి తదితరులు ఉన్నారు.

## కారుణ్య నియామకాలకు ముఖాముఖి నిర్వహణ

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలో మంగళవారం కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్, మరణించిన ఉద్యోగుల వారసులకు ముఖాముఖి నిర్వహించారు. ఇన్వాలిడేషన్, మరణించిన ఉద్యోగుల వారసులైన నలుగురికి పర్సనల్ విభాగంలో ముఖాముఖి నిర్వహించారు. డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు మాట్లాడుతూ ఇల్లెందు ఏరియా జేకే-5 ఓసీ నుంచి ఇద్దరు, ఏరియా వర్క్ షాప్ నుంచి ఇద్దరికి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్, మరణించిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించిన అన్ని వివరాలు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇంటర్వ్యూలు పూర్తయిన తర్వాత అందరికీ వైద్య పరీక్షల కొరకు పంపించి తర్వాత నియామక ఉత్తర్వులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం వర్క్‌షాప్ విజయశేఖర్‌బాబు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు జి.శ్రీహరి, పి.కృష్ణ, సాయిస్వరూప్ పాల్గొన్నారు.

# వేసవిలో మిషన్‌భగీరథ నీరు అందించాలి

**-డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

*దంతాలపల్లి,ఫిబ్రవరి14,(ప్రభాతవార్త)*



వేసవిలో గ్రామాలల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్‌భగీరథ త్రాగునీరు అందించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దొనకొండ ప్రాంతంలో చొప్ప శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శకు వచ్చిన సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు త్రాగునీటితో ఇబ్బందులు అవుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగా వెంటనే స్పందించిన ఆయన మిషన్‌భగీరథ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి గ్రామాలల్లో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నిర్లక్ష్యం వ్యవహరిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. అదే విధంగా గున్నెపల్లి గ్రామంలో బయ్య ఉప్పలయ్య ఇటీవల మృతిచెందగా ఆ కు టుం బాన్ని పరా మర్శిం చారు. ఈ కార్యక్రమంలో రైతుసమితి మండల అధ్యక్షుడు ఒల్లాద్రి మల్లారెడ్డి, సర్పంచ్ లింగయ్య,నాయకులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు ఉన్నారు.

# శిక్షణ పొందితే ఉపాధి అవకాశాలు

**-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*తొర్రూరు రూరల్,ఫిబ్రవరి14,(ప్రభాతవార్త)*

మహిళల సాదికారత లక్ష్యంగా సిఎం కేసీఆర్ పనిచేస్తున్నారని, శిక్షణ పొందితేనే ఉపాది అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని నాంచారిమదురిలో ఉన్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆ యన సం దర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీ నిధి సహకారంతో రాష్ట్రంలో మొదటిసారిగా పాలకుర్తి నియోజకవర్గంలో మూడువేల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# భూమిని లాక్కొని మాపై దాడులకు పాల్పడ్డారు

*నెల్లికుదురు, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త)*



మా భూమిని భూదళారులు ఎవ్వరో అమ్మితే కొన్నామని,బేత నర్సిరెడ్డి భూమిని లాక్కోవడానికి ప్రయత్నిస్తూ, మా భూమిని మేము అడ్డుకోవడానికి పోగా సంబందించిన మనుష్యులు మాపై దాడులకు పాల్పడ్డారని మండల కేంద్రానికి చెందిన తోట విజయ్ కుమార్,తోట రవి, ముత్తయ్య,నర్సయ్య లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తమ వ్యవసాయ భూమిలో కుటుంబ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ భూమి పూర్వము నుండి మాదే అన్నారు.కానీ మాత్రమేయం లేకుండా నర్సిరెడ్డి ఎవ్వరివద్దనో తాను గొలుచేశామని అధికారులకు, ప్రజాప్రతినిధులను అడ్డంపెట్టుకుని మామ్మల్నీ బెదిరిస్తూ, భౌతిక దాడులకు పాల్పదుతు న్నాడన్నారు.అధికారులు తమకు న్యాయం చేసి, మా భూమి మాకు దక్కేవిదంగా చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు.

# మోదీ,అదాని రహస్య ఒప్పందం బహిర్గతం చేయాలి

*తొర్రూరు రూరల్, ఫిబ్రవరి14, (ప్రభాతవార్త)*




దేశ ఆర్థిక వ్య వస్థను చిన్నాభి న్నం చేస్తున్న నరేం ద్రమోదీ ప్రభు త్వానికి అదానికి మధ్య ఉన్న రహస్య ఒ ప్పందం దాన్ని బహి ర్గతం చేయాలని సిపిఐ రాష్ట్రసమితి స భ్యులు తమ్మినేని విశ్వేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలోని ఎస్‌బిఐబ్యాంకు ముందు పార్టీ జాతీయసమితి పిలుపుమేరకు ఆందోళన చెపట్టారు. అనం తరం ఆయన మాట్లాడుతూ.. అదాని ఆర్థిక సామ్రాజ్యం గాలిబుడగ లాం టిదని, అవినీతి పునాదులపై నిర్మించిన సామ్రాజ్యాన్ని కూల ద్రోయాలని అన్నారు. ఈ అవినీతిని నిర్మూలించకుంటే భారతదేశ భవిష్యత్తు దెబ్బతింటుందని, అదాని గ్రూప్ ఆస్తులన్ని వేలం వేసి దేశాన్ని కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గట్టు శ్రీమన్నారయణ,నాయకులు బందు మహేందర్, మంగళపల్లి మల్లయ్య, వీరన్న, యాకాంతం, గణపురం లక్ష్మణ్, యా కయ్య, శ్రీనివాస్, కృష్ణ,వెంకన్న తదితరులు ఉన్నారు.

# బస్సు డ్రైవర్‌లకు వేతనాల పెంపు

*తొర్రూరు రూరల్,ఫిబ్రవరి14,(ప్రభాతవార్త)*

ఇటీవల ఎయిర్‌బస్ డ్రైవర్‌ల యూనియన్ ఆధ్వర్యంలో చేసిన ఆందోళనకు ఎయిర్‌బస్ యాజమాన్యం డ్రైవర్‌లకు వేతనాల పెంపుకు అంగీకరించడం జరిగిందని ఎయిర్‌బస్ డ్రైవర్, క్లీనర్ యూనియన్ డిపో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రవి తెలిపారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయనమాట్లాడుతూ.. డ్రైవర్‌లకు వేతనాల పెంపు రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచే విధంగా ఒప్పందం జరిగిందని దాంతోపాటు ఇతర సౌకర్యాలు కూడా కల్పించడం జరుగుతుందని ఒప్పందం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జడ్డపరెడ్డి వెంకటరెడ్డి, మిరియాల సతీష్‌రెడ్డి, హనుమాండ్లరాంరెడ్డి, నాగిరెడ్డి,ప్రభాకర్‌రెడ్డితోపాటు యూనియర్ అధ్యక్షులు బ్ల దేవేందర్, భూక్యా స్వామి,భరణి నవీన్, భాస్కర్,శ్రీనివాస్,శివ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు బస్సుసౌకర్యం కల్పించాలని వినతి

*బచ్చన్నపేట, ఫిబ్రవరి14(ప్రభాతవార్త) :*

సిద్దేశ్వరస్వామి బ్రహ్మో త్సవాలకు ప్రత్యేక బస్సుల సౌకర్యం కల్పించాలని డిపో ఆర్‌ఎం వెంకన్న, డిప్యూటీ ఆర్‌ఎంలకు వినతిపత్రం అందించి సిద్దేశ్వ౦స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక అందించినట్లు కొడ్వటూరు సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి తెలి పారు. కూకట్‌పల్లి డిపో ఆర్‌ఎం వెంకన్న, డిప్యూటీ ఆర్‌ఎం శకంరెడ్డిని కలిసి కొడ్వటూరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భం గా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని వినతిపత్రం ద్వారా తెలిపినట్లు సతీష్ తెలిపారు. ఇందు కు వారుసానుకూలంగా స్పందించి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

# తొర్రూరు వార్త

## జనం గోస తీర్చడానికే బీజేపీ భరోసా యాత్ర

*తొర్రూరు రూరల్,ఫిబ్రవరి14,(ప్రభాతవార్త)*



రాష్ట్రంలో కేసీఆర్ ప్రజావ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా ఇంచార్జ్ కట్ట సుధాకర్ అన్నారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ పట్టణ అధ్యక్షులు పల్లెకుమార్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వ ఏర్పాటు కావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ నిరంకుశ,నియంతృత్వ పాలన వల్ల ప్రజలు తీవ్ర కష్టాలను అనుభవిస్తున్నారని తెలిపారు. ఆయా రకాల పన్నులు వసూలు చేస్తూ ప్రజలపై ఆర్థికభారాన్ని మోపుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు పెదగాని సోమయ్య, రాంమోహన్‌రెడ్డి, చీకటి మహేష్, రమేష్, రాములు, శ్రీమాన్,సురేష్,కుమార్, రాజేష్,రవి,రాజు, వినయ్‌శర్మ,నవీన్, రాజ్‌కుమార్,శ్రీకాంత్, యాకాంబ్రం,శివ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రను జయప్రదం చెయండి

**టిపిసిసి మాజీ సభ్యులు సోమేశ్వర్‌రావు**

*తొర్రూరు రూరల్,ఫిబ్రవరి14,(ప్రభాతవార్త)*

నేటి నుండి పాలకుర్తి నియోజకవర్గంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాథ్‌సేహాథ్ జోడో యాత్ర నిర్వహించడం జరుగుతుందని ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని టిపిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో దేవర్పుల,ధర్మపురం, మైలారం, విస్నూరు, పాలకుర్తి గ్రామాలలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెవిటి సుధాకర్, పట్టణ అధ్యక్షులు సోమరాజశేఖర్, కందాటి అచ్చిరెడ్డి,చిత్తలూరి శ్రీనివాస్, నలమాస సమ్మయ్య, తాళ్లపల్లి భిక్షం,రాయిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమర జవాన్లకు ఘన నివాళి

*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి14 (ప్రభాతవార్త) :*

మన దేశ జవాన్లను ఎదుర్కోలేక పిరికిపందలైన పాకిస్తాన్ వారు దొంగచాటుగా దెబ్బతీసి మన సైనికులు 40మందిని బలితీసుకు న్నారని, అమర జవాన్లను స్మరిస్తూ మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బాలికల పాఠశాలలో వీర అమర జవాన్లకు నివాళులర్పిస్తూ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో ప్రధ నోపాధ్యాయుడు ఎండి. అజామ్ యినుద్దీన్, కేడీఎఫ్‌ఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెసరు సారయ్య, కరాటే మాస్టర్లు రాజేష్‌కన్నా, రజాక్, ఉపాధ్యాయులు రవికుమార్, పీఈటీ రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చైతన్య రథంతో ప్రయాణీకులకు అవగాహన

*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి14 (ప్రభాతవార్త) :*

వరంగల్ 1డిపో మేనేజర్ శ్రీనివాసరావు ఆదేశానుసారం డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్‌లో ఆర్ టీసీ కళాకారుల బృందం, ఆర్‌టీసీ చైతన్యరథంతో ఆర్‌టీసీలో దివ్యా ంగులకు, విద్యార్థిని విద్యా ర్థులకు, వివిధ వర్గాలు కల్పిస్తున్నటువంటి రాయితీల గురించి ప్రజలకు నాటక రూపంగా మంగళవారం అవగాహన కల్పించారు. ప్రైవేటు వాహనాలు వద్దు ఆర్‌టీసీ బస్సు ముద్దు అంటూ ఆర్‌టీసీ బస్సులు ప్రయా ణీకులను అనుగుణంగా ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో కళాబృందం లీడర్ ఆర్.సాంబయ్య, కంట్రోలర్ మార్త రఘువీర్, సీఆర్‌సీ ఎం.యాదగిరి, సేఫ్టీ వార్డెన్ డి.యాదగిరి పాల్గొన్నారు.

# ముందుగా తల్లిదండ్రులను ప్రేమించండి

## పూలు ఇచ్చాడు...పాఠాలు చెప్పాడు
## యువకులకు ఓ ఉపాధ్యాయుడి కౌన్సిలింగ్

**గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

వాలంటైన్స్ డేను పురస్కరించుకొని ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు తను పని చేసే ప్రాంతానికి చెందిన యువకులకు వినూత్న రీతిలో కౌన్సిలింగ్ ఇచ్చాడు. యుక్త వయసు రాగానే ప్రేమ పేరుతో మైకంలో పడి అమ్మాయిల వెంట పడడం కాకుండా ముందుగా జన్మనిచ్చిన తల్లిదం డ్రులకు తమ ప్రేమ ను పంచే ప్రయత్నం చేయాలని పాఠాలు చెప్పాడు. ఈ సంఘటన మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెం గిరిజన గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. వాలంటైన్ ్స డేను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజుగా జరుపుకోవడం అందరికీ తెలిసిందే. అయితే దీనిపై ధృష్టి సారించిన సమాజిక కార్యకర్త, పాటిమీదిగూడెం పాఠశాల ఉపాధ్యాయుడు వాంకుడోతు గోపినాథ్ గ్రామంలో తిరిగి యువకులను సమావేశపరచి ప్రేమ గురించి వారికి వివరించాడు. తొలుత యువకులకు, వారి తల్లిదం డ్రులకు తెలంగాణ రాష్ట్ర పుష్పం తంగేడు పూలను అందజేసి శుభాకాంక్షలు తెలిపాడు.



ప్రతి యువతీయువకులు తమ లక్ష్యాలను ప్రేమిస్తూ గమ్యాన్ని ముద్దాడాలని, జీవతంలో ఉన్నతంగా నిలబడే విధంగా ప్రయత్నం చేయాలని, ముందుగా తల్లిదండ్రులకు తమ ప్రేమను పంచి కన్నవారిని కష్టపెట్టకుండా చూసుకోవాలన్నారు. ప్రేమ పేరతో కేవలం ఆకర్షణకు మాత్రమే గురై యువతీ యువకులు తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారన్నారు. మంచి కన్నా దుష్పరిణామాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయన్నారు. ప్రేమకు ప్రత్యేకమైన రోజంటూ ఒకటి ఉండదని, ప్రేమ ఒక ప్యాషన్ కాకూడదని అయన తన అభిప్రాయాన్ని గ్రామస్తుల ముందు ఉంచాడు. ప్రేమల పేరుతో జరుగుతున్న ఘాతుకాలను కొంతవరకైనా అరికట్టేందుకు ప్రతిఒక్కరు స్పందించేందుకు తన ప్రయత్నంలో భాగంగా ఈ కౌన్సిలింగ్ ఏర్పాటు చేసినట్లు గోపినాథ్ విలేకరులకు

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

**గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

రాష్ర ్టంలో బిజెపి డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటైతేనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ అన్నారు. ప్రజా గోస-బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా మండలలోని అయోధ్యాపురం, రాములుతండ గ్రామాలలో నిర్వహించిన స్ట్రీట్‌కార్నర్ సభల్లో ఆయన మాట్లాడారు. రాష్టంలోని బిఆర్ఎస్ ప్రభుత ్వం తెలంగాణాను అప్పుల రాష్ట్రంగా మార్చిందని, కుటుంబ పాలనతో స్వార్ధ రాజకీయాలకు పాల్పడుతున్నదని అన్నారు. ప్రజలు బిజెపిని ఆశీర్వదించి సుపరిపాలనను పొందాలని కోరారు. ఈ సభల్లో బిజెపి నాయకులు వల్లభ వెంకటేశ్వర్లు, చెల్పూరి వెంకన్న, వాంకుడోతు మోతీలాల్, రాసమల్ల వెంకటేశ్వర్లు, మేర్గు మల్లయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# మైనర్‌పై అత్యాచారం

## పోలీస్‌కేసు నమోదు

**గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మండలంలోని ఓ తండాలో మైనర్‌బాలికపై అత్యాచారం జరిపిన సంఘటన వెలుగు చూసింది. సదరు బాలిక గర్భవతిగా బయటపడడంతో ఈ వ్యవహారం బయటకు పొక్కింది. అత్యాచారానికి గురై గర్భం దాల్చిన బాలిక పరిస్థితి గురించి ఆ ప్రాంత వాసులు చైల్డ్ ప్రొటెక్షన్ వారికి సమాచారం ఇవ్వడంతో వెంటనే వారు మండల అధికారులను అప్రమత్తం చేసారు. ఈ క్రమంలో మంగళవారం తండాను సందర్శించిన అధికారులు దీనిపై వివరాలు సేకరించి భాధితురాలిని మహబూబాబాద్ సిడబ్ల్యుసి ముందు హాజరు పరిచారు. భాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అతా ్యచార నిందితులను గుర్తించే దిశగా విచారణ చేపట్టారు. ఇప్పటికే నిందితులుగా ఇద్దరిని గుర్తించినట్లు సమాచారం. కాగా బాలికపై అత్యాచరం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు గూడూరు సిఐ యాసిన్ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**జఫర్‌గడ్, ఫిబ్రవరి14ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సుభాష్ అన్నారు. మండలకేంద్రంలోని వడ్డేగూడెం గ్రామంలో ప్రజాగోస బీజేపీ భరోసా శక్తి కేంద్ర ఇన్‌చార్జి మేకల పవన్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్నర్ సమావేశంకు ముఖ్య అతిథిలుగా మండల కార్నర్ బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో దళితబంధులో అర్హులుగా ఎంపిక చేయిస్తామని ఎమ్మెల్యే అనుచరులు ఇష్టారాజ్యంగా లక్షలాదిరూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వడ్డేగూడెం గ్రామానికి ఒక్క డబుల్ బెడ్‌రూం కూడా రాలేదని విమర్శించారు.కనీసం గ్రామాల్లో కోతులను తరుమలేని ఎమ్మెల్యే రాజయ్య ఉండెందుకు లేకెందుకు అన్నారు. గ్రామంలో చాలామందికి పెన్షన్లు కూడా రావడంలేదని తెలిపారు. కార్యక్రమంలో ఎండి.వలీపాషా, బుర్ర తిరుపతి, మదన్‌మోహన్, గడ్డం లింగస్వామి, కొరుకొప్పుల నగేష్, పులిశ్రావన్‌కుమార్‌గౌడ్,ఇళ్లందుల సారయ్య, మంచా లసాంబరాజు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని దోచుకుంటున్న కేసీఆర్ కుటుంబం..!

## -ఘన్‌పూర్‌ను గబ్బుచేసిన ఎమ్మెల్యేరాజయ్య
## - బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు

**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :**



నియోజకవర్గాన్ని గబ్బు చేసిన ఘనత ఎమ్మెల్యే రాజయ్యకు దక్కుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు విమర్శించారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలోని బీరప్ప గుడివద్ద బీజేపీ శక్తి కేంద్రం అధ్యక్షుడు గోనెల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో విజయరామారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ అమలుకాని హామీలనిస్తూ ఎనిమిదేళ్లనుంచి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు కేటాయించి కమీషన్ల ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును కేసీఆర్ తన ఖజానా నింపుకున్నాడని ఆరోపించారు. ఆనాడు సోనియాగాంధీ, దివంగత మంత్రి సుష్మస్వరాజ్‌లను బతిమిలాడి తెలంగాణ రాష్ట్రం ఇస్తే కాపలా కుక్కలా ఉంటానని దళితున్ని సీఎం చేస్తానని తానే సీఎం అయ్యాడని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు పంపిసునతన్న నిధులను అందకుండా కేసీఆర్ కుట్రలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజయ్య దళితబందు పేరిట ఒక్కొక్కరివద్ద రెండులక్షల కమీషన్లు తీసుకున్నాడని ఆరోపించారు. కమిషన్ తీసుకున్న రాజయ్య దళితబంధు ఇవ్వలేదని బాధితులు తనకు చెప్పారన్నారు. మోడీ వల్లనే దేశరక్షణ ఉంటుందని, అందుకే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలంటే ప్రజలు బీజేపీకి మద్దతు ఇవ్వాలని కేసీఆర్‌కు, ఎమ్మెల్యే రాజయ్యకు తగిన గుణపాఠం నేర్పాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర యువనాయకులు రడపాక పవన్, మండల అధ్యక్షుడు గట్టు కృష్ణగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, ముప్పిడి అంజి, బాస్కుల ఆరోగ్యం, యువమోర్చ జిల్లా నాయకులు కొలనుపాక శరత్‌కుమార్ పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# సభ్యత్వ బీమా చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మహబూబాబాద్ ఎమ్మెల్యే ్య శంకర్‌నాయక్ సోమవారం మండలంలోని చిన్నఎల్లాపురం, సీతానాగారం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా సీతానాగారం గ్రామ శివారులో గతంలో వివిధ కారణాల నేపథ్యంలో ప్రమాదాలకు గురై మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు మంజూరైన పార్టీ సభ్యత్వ బీమా చెకు ్కలను ఎమ్మెల్యే ్య అందజేసారు. బావిలో పడి మృతి చెందిన ఉప్పోజు జయమ్మ, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చొప్పదండి సాంబయ్య, విద్యుద్ఘాతంతో మృతి చెందిన అంగోతు కిరణ్‌ల కుటుంబాలకు ఈ చెక్కులకు స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి అందజేసారు. అదే విధంగా చిన్నఎల్లాపురం గ్రామంలో రెండు రోజుల క్రితం మృతి చెందిన ఆవుల రాజు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రూ.5వేల ఆర్థికసాయం అందజేసారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు నూకల సురేందర్, జలగం సంపత్‌రావు, ఆరె వీరన్న, శోభన్‌రెడ్డి, మన్మోహన్‌రెడ్డి, యశ్‌పాల్‌రెడ్డి, కుమారస్వామి, రమేష్, మంగీలాల్, సర్పంచ్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# స్టడీ మెటీరియల్ అందజేసిన రోటరీ క్లబ్



**గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

గూడూరులోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు వరంగల్ రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేసారు. ఈమేరకు మంగళవారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు విద్యార్థులకు సదరు పుస్తకాలను పంపిణి చేసారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కుటుంబాలు సహజంగా ఆర్థికంగా వెనుకబాటు కలిగిఉండే పరిస్థితుల్లో వారిని ప్రోత ్సహించే లక్ష ్యంతోనే స్టడీ మెటీరియల్ అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్టడీ మెటీరియల్‌ను ఉపయోగించి వార్షిక పరిక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. మొత్తం 65 మంది విద్యార్థులకు ఈ పుస్తకాలను అందజేసారు. కార్యక్రమ ంలో హెచ్ఎం పొడెం కాంతారావుతో పాటు పలువురు రోటరీక్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి, ఫిబ్రవరి14(ప్రభాతవార్త) : మహాశివరాత్రి సందర్భంగా పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతియేటా ఘనంగా నిర్వహించే ఉత్సవాలను ఈసారి మరింత అంగరంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆలయంలో పరిసరాలను ఏర్పాటును పరిశీలించారు. అనంతరం మండలకేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ పాలకుర్తిలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు మరింత బాగా చేయాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా స్నానఘట్టాలు, పార్కింగ్ స్థలాలు, దర్శనాలు, శ్రీసోమేశ్వరస్వామి, అమ్మవార్ల కళ్యాణం, జరిగే ఇతర ఉత్సవాలన్నీ ఘనంగా జరగాలని మంత్రి ఆదేశించారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ జరగాలని అంశాల వారీగా చర్చించారు. రోజురోజుకు పెరుగుతున్న రద్దీకి తగ్గట్లుగా సిద్ధంగా ఉండాలని సూచించారు. మేడారం జాతర తరహాలో సెక్టోరియల్ అధికారులను నియమించాలని తెలిపారు.



ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు విభాగం వారు అన్నిముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్టీసీ వారు బస్సులను మరిన్ని నడపాలని, దేవాదాయ శాఖనుంచి మరింత సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గతంలో కంటే ఈసారి పాలకుర్తిని ఎక్కువ మంది భక్తులు సందర్శించే అవకాశం ఉందన్నారు. సీఎం కేసీఆర్ చొరవతో పాలకుర్తి, బమ్మెర, వల్మిడిలను కలుపుకుని ఆధ్యాత్మిక కారిడార్‌ను ఏర్పాటు చేస్తున్న విషయం బాగా ప్రచారంలో ఉన్నందున భారీ ఎత్తున భక్తులు సందర్శించనున్నారని చెప్పారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్థికలావాదేవిలపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ కె.శశాంక



మహబూబాబాద్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా పెరుగుతున్న తరుణంలో ఆర్థిక లావాదేవిలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక కోరారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో లీడ్‌బ్యాంక్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చేపట్టిన ఆర్థిక,అక్షరాస్యత వారోత్సవాలను జెండా ఊపి ప్రారంభించి జూనియర్ కళాశాల నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్థిక ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా ప్రతిఒక్కరు పొదుపుసూత్రాన్ని పాటించి ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో మోసాలు కూడా పొంచిఉంటాయని గుర్తుచేశారు. బ్యాంకు లావాదేవీలలో వినియోగించే ఎటిఎం కార్డులకు వచ్చే ఓటిపిలను ఎవరికి చెప్పకూడదని, ఈమెయిల్ ఐడిలకు ఉండే పాస్‌వర్డ్‌లను ఎవరికి ఇవ్వరాదన్నారు. నిరక్షరాస్యతతో మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఏది ఏమైనా బ్యాంకు లావాదేవిలలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్‌బ్యాంకు మెనేజర్ ఆర్.సత్యనారాయణమూర్తి, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి అనిల్‌కుమార్, జిల్లా ఎఫ్ఎల్‌సి కౌన్సిలర్ ఎస్.రమేష్,జిల్లా సిఎఫ్ఎల్ కౌన్సిలర్‌లు, బ్యాంకు ఉద్యోగులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాల పనులను వేగవంతం చెయాలి



### జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: అభివృద్ధి పథకాల పనులను వేగవంతం చేయుటలో తహశీల్దారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో తహశీల్దార్లతో రెండుపడక గదుల ఇండ్లు, గ్రామపంచాయతీ భవనాలకు, సబ్‌సెంటర్‌లకు స్థలాల కేటాయింపుపై సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సొంతస్థలాల్లో నిర్మించుకుంటున్న రెండుపడకగదుల ఇండ్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. గ్రామపంచాయతీల భవనాలు నిర్మించుకునేందుకు నిధులు ఉన్నాయని స్థలాలను గుర్తించి ఎంపిడివోలకు అప్పగించాలన్నారు. 74సబ్‌సెంటర్స్ నిర్మించడం జరిగిందని, అదనంగా మరో 20సబ్‌సెంటర్స్ మంజూరు అయినందున స్థలాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతినెలా మీసేవా సెంటర్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తూ ధరణిలో తప్పులు దొర్లకుండా చూడాలన్నారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డేవిడ్,శిక్షణ కలెక్టర్ పింకేశ్‌కుమార్, ఆర్డీవోలు కొమురయ్య,రమేష్, ఆయా మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

## డిటర్జెంట్ సోప్స్ యూనిట్‌ను పరిశీలించిన పీవో



ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త: మండలంలోని శివాపూర్ గ్రామంలో శ్రీ సమ్మక్క, సారలమ్మ జాయింట్ లెబిలిటీ గ్రూఫ్ ఎంఎస్ఎంఈ స్కీం ద్వారా నిర్వహిస్తున్న డిటర్జెంట్ సోప్స్ యూనిట్‌ను ఐటీడీఏ పీవో అంకిత్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సోప్స్ తయారీ విధానం మరియు రా మెటీరియల్స్‌ను ఎ క్కడి నుంచి తీసుకొస్తున్నారని, రోజుకు ఎన్ని సోప్స్ తయారు పుతన్నాయని గ్రూఫ్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. తయారైన సబ్బులను జీసీసీకి సరఫరా చేస్తున్నట్లు వారు పీవోకు తెలిపారు. సకాలంలో బిల్లులు అందుతున్నాయా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ ధర, బ్యాంకు లోన్ సభ్యుల వాటా ధనం గురించి అడిగి తెలుసుకున్నారు.

## కొండా దంపతులను గెలిపిస్తేనే తూర్పులో పూర్వ వైభవం

### కార్పోరేటర్లనే కలవని ఎమ్మెల్యే ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు

### కబ్జాదారులు గుత్తేదారులు, అవినీతి పరులతోనే ఎమ్మెల్యేకు కాలక్షేపం

### వేలకోట్లతో అభివృద్ధి అంటూ మేయర్‌గా, ఎమ్మెల్యేగా చేసింది ఏంలేదు

### కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు

వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 14: వరంగల్ మేయర్‌గా తూర్పు ఎమ్మెల్యేగా ఆరు ఏడు సంవత్సరాలుగా వరంగల్ తూర్పు ప్రజలకు ఎమ్మెల్యేగా నరేందర్ అభివృద్ధి అంటూ చేసింది ఏం లేదని కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు అన్నారు. మంగళవారం వరంగల్ తూర్పులోని 19వ డివిజన్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడు ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించిన హాత్ సే హాత్ జోడో యాత్రను ఐదో రోజులో భాగంగా స్థానిక డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి కాశిబుగ్గ, క్రిష్టియన్ కాలనీ, లేబర్ కాలనీ. తెలంగాణ చౌరస్తా కాలనీలల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డివిజన్ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను వివరిస్తూ పాదయాత్ర కొనసాగించారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే గడిచిన కార్పోరేషన్ ఎన్నికల్లో కబ్జాదారులకు, దొంగలకు రౌడీ మూకలకు పార్టీ టికెట్లు ఇచ్చి దొడ్డిదారిలో గెలిపించు కున్నాడని అన్నారు, లక్షల రూపాయలు వెచ్చించి పార్టీ టికెట్ కొనుక్కుని, లక్షల రూపాయలు ఖర్చుపెట్టి గెలిచిన కార్పోరేటర్ ప్రజల సేవ ఎలా చేస్తాడో ఎమ్మెల్యేకే తెలియాలని అన్నారు. డివిజన్‌లో సామాన్యుల ప్లాట్లు ప్రజలు వాడే రోడ్లు సైతం కబ్జాకు గురి అవుతున్నా పట్టించుకోక పోవడం పైగా కబ్జాలు చేస్తున్న కార్పోరేటర్లతో పాటు అనుచర నాయకులను వెనకేసుకు రావడం సిగ్గు చేటన్నారు. వరంగల్ కలెక్టర్ నిర్మాణం చేస్తున్నామని ధూంధాం చేసి సంవత్సర కాలం అవుతున్నా ఆ ఊనికే లేకుండా పోయిందని కాలనీలో ఎక్కడ చూసిన తన హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని అన్నారు. కొత్త రోడ్లు వేయలేదని ఉన్న రోడ్లను మరమ్మతు కూడా చేయలేక పోయారని కబ్జాపూరిప్పు చర్యలకు పాల్పడి రోడ్లను మాత్రం కబ్జాలు చేసి కేసులు పెట్టించు కున్నారని హెద్దేవ చేశారు. ఈ పాదయాత్రలో తూర్పు నాయకులు మడిపల్లి కృష్ణ, కూరపాటి సదానందం, మీసాల ప్రకాశ్, సిద్ధం నరేష్, చిప్ప వెంకటేశ్వర్లు, సయ్యద్ వసీం, నథీం, వినోద్ కుమార్, దాసరి రాజేష్, మహిళా నాయకురాలు డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## పుల్వామ దాడిలో అమరులైన వీరజవానులకు ఘననివాళులు

### తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 14: ఫిబ్రవరి 14న పుల్వామ దాడిఘటనలో వీర మరణం చెందిన భారత సైన్యం వీర జవానుల త్యాగం వృధాగా పోదని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. సోమవారం తూర్పు బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ ఆవరణలో కొవ్వొత్తులతో నివాలులు అర్పించారు. ఈ సంధర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ భారత దేశం రక్షణలో భాగంగా మరణాలు అర్పించిన వీర జవానులకు దేశ ప్రజలు ఋణపడి ఉంటారని వారి మరణం దేశానికి గర్వకారణం అన్నారు. ఎండనక వానన దేశ రక్షణలో నిత్యం ప్రాణాలకు తెగించి పోరాడే యోధుల త్యాగాన్ని ప్రజలు మరిచి పోకుండా స్మరించుకోవడమే మనం వారికి ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల రఘునా రెడ్డి, కనుకుంట్ల రంజిత్, బైరి శ్యాం సందర్, పుప్పాల శ్రీనివాస్, వీర స్వామి, బైరి మరళి కృష్ణ, వసంత, ఉమేశ్, వెంకటేశ్వర్లు, శ్యామ్, నాగరాజు, అభిషేక్, ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోలీస్ బ్యాట్‌మెంటన్‌కి ఎంపికైన సీఐ



మహబూబాబాద్ రూరల్,ప్రభాతవార్త: షటిల్ బ్యాట్‌మెంటన్ చాంపియన్‌షిప్ క్రీడోత్సవాలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ ఎంపికైయ్యారు. అందుకు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సీఐ శ్రీనివాస్‌ను అభినందించారు. ఈ నెల 20నుండి26వరకు చండిఘడ్‌లో జరిగే జాతీయ పోలీస్ క్రీడల్లో పాల్గొననున్నారు.

### హోంగార్డ్‌కు ఆత్మీయ వీడ్కోలు

పోలీస్ విభాగంలో హోంగార్డుగా 38సంవత్సరాలు విదులు నిర్వహించిన సిహెచ్ సాంబయ్య పదవి విరమణ పొందిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్‌చంద్రపవర్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. పదవి విరమణ ప్రతి ఒక్క ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నప్పుడు చేసిన సేవలే ఉద్యోగ అనంతరం కూడా వ్యక్తికి గుర్తుండేలా పెరుప్రఖ్యాతలు తెస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఆర్ఐ సురేష్,ఆర్ఎస్ఐ మౌనిక, సాంబయ్య కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.